విశాఖపట్టణం
గురువారం 24 సెప్టెంబర్ 2026

For a pure tomorrow..

జయ జయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక: 223 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

# మేమే విచారణ చేస్తాం

**పిటీషన్లన్నీ బదిలీ చేయండి**

**అదృశ్యం, మృతి చట్ట విరుద్ధం**

**సుప్రీం కోర్టు వ్యాఖ్యలు**

**ఎంపీ గురుమూర్తి పిటీషన్‌పై స్పందన**



2



## స్థానికం గెలుపు బాధ్యత
# ఇన్‌చార్జి మంత్రులదే

**తొలిదశలో మున్సిపాల్టీలు, రెండో దశలో జడ్పీటీసీలు ఎన్నికలు**

**మూడో దశలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహణ**

**రాజకీయాల ముసుగులో హింసకు పాల్పడితే సహించొద్దు**

**కొత్తగా నాలుగు పోలీసు కమిషనరేట్లు**

**అమరావతికి భారీగా నిధులు**

**కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు**

**(అమరావతి - జయజయహే)**

రాష్ట్రంలో శాంతిభద్రతలను మరింత సమర్థవంతంగా పరిరక్షించేందుకు, పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా నాలుగు ప్రధాన నగరాల్లో కొత్తగా పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేయడానికి మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతి, కర్నూలులో కొత్తగా కమిషనరేట్లు ఏర్పాటు కావడం వల్ల నేరాల నియంత్రణ సులువవ్వడంతో పాటు ప్రజలకు పోలీసు సేవలు మరింత వేగంగా అందుతాయని మంత్రివర్గం అభిప్రాయపడింది. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే దిశగా నిర్మాణ పనులను ..మిగతా 2లో

# నిలబడదాం.. పోరాడుదాం!

**ప్రజలు మన వైపే ఉన్నారు**

**చంద్రబాబు పాలనంతా అరాచకపర్వం**

**ప్రశ్నిస్తే అక్రమ కేసులు. వేధింపులు**

**అన్నింటినీ ప్రజల్లో గట్టిగా ఎండగట్టాలి**

**చంద్రబాబు వచ్చాకే విశాఖలో సమస్యలు**

**వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వంలో అరాచకాలు**

**గతి తప్పి వ్యవహరిస్తున్న పోలీసులు. దారుణ వేధింపులు**

**డిజిటల్ డైరీతో అన్ని లెక్కలు తేలుస్తాం**

**అందుకే ఇకనైనా పద్ధతి మార్చుకోండి**

**లేని పక్షంలో మా ప్రభుత్వం వచ్చాక చర్యలు తప్పవు**

**సమావేశంలో తేల్చి చెప్పిన వైయస్ జగన్**

**(తాడేపల్లి - జయజయహే)**

స్థానిక ఎన్నికల్లో గట్టిగా నిలబడి పోరాడాలని, ప్రజలంతా వైయస్సార్‌సీపీ వైపే ఉన్నారని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. చంద్రబాబు పాలనంతా అరాచకపర్వం అని, ప్రశ్నిస్తే అక్రమ కేసులు. వేధింపులు కొనసాగుతున్నాయని, వాటన్నింటినీ ప్రజల్లో గట్టిగా ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. చంద్రబాబు వచ్చాకే విశాఖలో సమస్యలు మొదలయ్యాయన్న వైయస్ జగన్, నగరంలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని, మూడ్రోజులకు ఓసారి నీటి సరఫరా అవుతోందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుతో నష్టం జరుగుతోందని, దాదాపు 75 టీఎంసీల నీటి నిల్వ తగ్గుతుందని, ఆ మేరకు గోదావరి నీటిని కోల్పోతున్నామని గుర్తు చేశారు.

వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వంలో అరాచకాలు జరుగుతున్నాయన్న శ్రీ వైయస్ జగన్, పోలీసులు గతి తప్పి వ్యవహరిస్తున్నారని, దారుణంగా వేధిస్తున్నారని తెలిపారు. డిజిటల్ డైరీతో అన్ని లెక్కలు తేలుస్తామన్న ఆయన, ఇకనైనా వారు పద్ధతి మార్చుకోవాలని కోరారు. లేని పక్షంలో తమ ప్రభుత్వం వచ్చాక చర్యలు తప్పవని హెచ్చరించారు. వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గ్రేటర్ విశాఖలో పార్టీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు, నాయకులతో పాటు, ముఖ్య కార్యకర్తలతో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం అయ్యారు.

**ప్రతీ ఇంటా అదే చర్చ**

మన ఐదేళ్ల పాలనకు, ప్రస్తుతం



రెండున్నరేళ్ల చంద్రబాబు పాలనకు మధ్య ఉన్న తేడాను ఈరోజు ప్రతి ఇంట్లో చర్చించుకుంటున్నారు. మన హయాంలో ప్రజలకు అందిన పాలనకు, ఇప్పటి పాలనకు మధ్య వ్యత్యాసం ప్రతి కుటుంబానికీ స్పష్టంగా కనిపిస్తోంది. మన ఐదేళ్ల ..మిగతా 2లో



# ఈసీలో విబేధాలు?




**ముగ్గురు సభ్యుల కమిషన్‌లో ఇద్దరు రివర్స్**

**ఇటీవల 14 సార్లు అభ్యంతరాలు నమోదు**

**ఖండించిన ఈసీ వర్గాలు**

**జాతీయ మీడియాలో కథనాలు**

**(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)**

కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయాలపై తీవ్ర దుమారం రేగుతోంది. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియతో పాటు పలు కీలక అంశాల్లో తమకు సమాచారం ఇవ్వకుండా చీకటిలో ఉంచారని ఇద్దరు ఎన్నికల ..మిగతా 2లో



# బొత్సకు ఎదురుదెబ్బ!

**చీపురపల్లి జడ్పీటీసీ రాజీనామా**

**చిన్నశ్రీను రాజకీయం మొదలు**

**(విజయనగరం - జయజయహే)**

జిల్లాలో వైసీపీకి వరుసగా భారీ షాక్‌లు తగులుతున్నాయి. ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన మజ్జి శ్రీనివాసరావు అలియాస్ చిన్న శ్రీను టీడీపీలో చేరారు. విజయనగరం జిల్లాలో ఆయన అనుచరులుగా ముద్రపడిన పలువురు జడ్పీటీసీలు బుధవారం వైసీపీకి రాజీనామా చేశారు. తాజాగా చీపురపల్లి వలిరెడ్డి శిరీష, గజపతినగరం గార తవుడు, గంట్యాడ వర్రి నరసింహమూర్తి, ..మిగతా 4లో

# టెక్కలిలో రోడ్డు ప్రమాదం

**రైలు ఢీకొని నలుగురు దుర్మరణం**

**మృతులు సోషల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులు**

**రైలు వస్తున్నట్లు గుర్తించకపోవడమే కారణం**

**(శ్రీకాకుళం - జయజయహే)**

శ్రీకాకుళం జిల్లా టెక్కలి పరిధిలో అత్యంత తీవ్ర విషాదకర సంఘటన చోటుచేసుకుంది. వేగంగా వస్తున్న రైలు ఢీకొన్న ప్రమాదంలో నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో విద్యార్థికి గాయాలు అయ్యాయి. మృతులంతా స్థానిక ఎస్సీ సోషల్ వెల్ఫేర్ బాలుర హాస్టల్‌కు చెందిన విద్యార్థులుగా అధికారులు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న ..మిగతా 2లో



# ఇన్‌ఫ్లూయన్సర్లకు పేమెంట్లు

**నెలకు రూ.15 వేలు చెల్లింపు.. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధికి ప్రచారం**

**ఫాలోవర్ల సంఖ్య ఆధారంగా గుర్తింపు.. కేబినెట్ కీలక నిర్ణయం**

**(అమరావతి - జయజయహే)**

సోషల్ మీడియా ఇప్పుడు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవల గురించి తెలుసుకునేందుకు కూడా చాలామంది సోషల్ మీడియానే వేదికగా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా యువతలో ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి వేదికల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా డిజిటల్ ప్రచారంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. యువతను సోషల్ మీడియా ద్వారా చేరుకోవాలని ప్రభుత్వం ఇటీవల మంత్రులకు సూచించిన విషయం తెలిసిందే. ఈ




క్రమంలో ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్ పాలసీకి కేబినెట్ ఆమోదం ..మిగతా 2లో

# రాష్ట్రాలకు ఇన్ చార్జిల నియామకం

**28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు**

**తమిళనాడు ఇన్చార్జిగా రామ్ మాధవ్**

**కో ఇన్ చార్జిగా డీకే అరుణ నియామకం**

**ఒడిసా ఇన్ చార్జిగా పురంధేశ్వరి**




2

# హై అలెర్ట్..!

**తీరం దాటిన వాయుగుండం**

**మరో రెండు రోజులు వర్షాలు.. 48 గంటల పాటు అప్రమత్తత**

**(అమరావతి - జయజయహే)**

పశ్చిమమధ్య ,దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలోని తీవ్రవాయుగుండం గడిచిన 6 గంటల్లో గంటకు 13 కి.మీ వేగంతో పశ్చిమ దిశగా కదులుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది ప్రస్తుతానికి కళింగపట్నానికి 30 కి.మీ, విశాఖపట్నానికి 90 కి.మీ, గోపాల్‌పూర్‌కు 160 కి.మీ దూరంలో కేంద్రీకృతమైందని ..మిగతా 2లో



# మేమే విచారణ చేస్తాం

**(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)**

విజయవాడలో సంచలనం సృష్టించిన గాదె సాయికృష్ణ కస్టడీ మృతి కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు అత్యంత తీవ్రంగా స్పందించింది. సాయికృష్ణ కస్టడీ మృతి కేసులో డీజీపీ విజయవాడ పోలీస్ కమిషనర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్ నాథ్ ధర్మాసనం విచారించింది. హైకోర్టులో ఈ కేసుకు సంబంధించి దాఖలైన అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టుకు బదిలీ చేయాలని ఆదేశించింది. సుప్రీంకోర్టులో విచారణ ముగిసే వరకు హైకోర్టులో ఈ కేసుకు సంబంధించిన విచారణలపై పూర్తిస్థాయిలో స్టే విధించారు. పోలీసు కస్టడీలో సాయికృష్ణ అదృశ్యం కావడం, మృతి చెందడం పూర్తిగా చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన సమగ్ర వివరాలు, దర్యాప్తు సమాచారాన్ని సీల్డ్ కవర్ రూపంలో సెప్టెంబర్ 30వ తేదీ నాటికి అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసిన ధర్మాసనం, తదుపరి విచారణను అక్టోబర్ 12వ తేదీకి వాయిదా వేసింది.

**గురుమూర్తి ప్రైవేట్ పిటిషన్..!**

సాయి కృష్ణ లాకప్ డెత్ కేసులో ఏపీ డిజిపి, విజయవాడ సిపి రాజశేఖర్ బాబు,సౌత్ ఏసిపి మానసను నిందితులుగా చేర్చాలంటూ తిరుపతి ఎంపీ గురుమూర్తి విజయవాడ రెండో అదనపు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో వైసిపి ఎంపీ గురుమూర్తి పిటిషన్ దాఖలు చేశారు. సాయి కృష్ణ లాకప్ డెత్ కేసులో దాఖలైన ప్రైవేట్ పిటిషన్ పై 2అస ూాజీవీఖీజ విచారణ జరిపిన కోర్టు గురుమూర్తి దాఖలు చేసిన ప్రైవేట్ పిటిషన్ ను అనుమతించి తిరుపతి ఎంపీ గురుమూర్తి స్టేట్మెంట్ రికార్డ్ చేసేందుకు అనుమతి ఇచ్చింది.జులై 21వ తేదీన కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేయగా సుదీర్ఘ విచారణ గురుమూర్తి స్టేట్మెంట్ రికార్డ్ చేయడానికి అనుమతి ఇచ్చింది. ఇదిలా ఉంటే వైసీపీ ఎంపీ గురుమూర్తి 2 అస ూాణజీ కోర్టులో దాఖలు చేసిన ప్రైవేట్ పిటిషన్ పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా.. కోర్టు ఆదేశాలు రద్దు చేయాలని విజయవాడ సౌత్ ఏసీపీ మానస హైకోర్టును ఆశ్రయించింది. ప్రభుత్వ అనుమతి లేకుండా తనపై చర్యలు తీసుకోవాలని దాఖలు చేసిన పిటిషన్ చెల్లుబాటు కాదని ప్రైవేట్ పిటిషన్ పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే కింది కోర్టు గురుమూర్తి ఇచ్చిన ఆదేశాలపై ఏపీ హైకోర్టు స్టే విధించగా వెనువెంటనే డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీపీ రాజశేఖర్ బాబు సైతం హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఇద్దరి పిటిషన్లు విచారించిన ఏపీ హై కోర్టు ఏసీపీ మానసకు ఇచ్చిన ఆదేశాలు ఇద్దరికీ వర్తిస్తాయని ఉత్తర్వులు జారీ చేసింది. అయితే సాయి కృష్ణ లాకప్ డెత్ కేసులో హై కోర్టు స్టే ఇవ్వడంతో సుప్రీం కోర్టును ఆశ్రయించారు ఎంపీ గురుమూర్తి.

**కేసు వివరాలు**

మార్కాపురానికి చెందిన సాయికృష్ణపై రెండు నాన్-బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయనే కారణంతో ఎన్టీఆర్ కమిషనరేట్ పరిధిలోని కృష్ణలంక పోలీసులు 2026 మే 5న అతడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుస్టేషన్‌కు వెళ్లిన తన కుమారుడ వదిలేయమని కోరినా పోలీసులు కనికరం చూపలేదని సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి ఆరోపించారు. అయితే ఆ తర్వాత సాయికృష్ణ ఆచూకీ లభించకపోవడంతో, అతడు పోలీసుస్టేషన్ నుంచి మాయమయ్యాడంటూ ఆమె జూన్ 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. సిట్ తన రిమాండ్ రిపోర్టు, చార్జ్‌షీట్‌లో పలు దిగ్భ్రాంతికరమైన విషయాలను వెల్లడించింది.

కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో అప్పట్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన ఎస్.ఎస్.వి.వి. నాగరాజు, హెడ్ కానిస్టేబుళ్లు అశోక్ కుమార్, నాని కలిసి సాయికృష్ణపై తీవ్రంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించి, దారుణంగా కొట్టారని పేర్కొంది. పోలీసు స్టేషన్‌లో తీవ్ర గాయాలపాలై సాయికృష్ణ పరిస్థితి విషమించడంతో, స్టేషన్‌లో ఉంచితే అనుమానం వస్తుందని సీఐ నాగరాజు ఆదేశాల మేరకు అతడిని ఓ పాడుబడ్డ ప్రైవేట్ భవనానికి తరలించారు. సీఐ సన్నిహితుడైన సురేష్ మే 12న ఆ భవనానికి వెళ్లినప్పుడు పోలీసులు చంపాలనే ఉద్దేశంతోనే తనను కొడుతున్నారని సాయికృష్ణ సురేష్‌తో చెబుతూనే స్పృహ కోల్పోయి మరణించాడు. మే 12-13 అర్ధరాత్రి నిందితులు సాయికృష్ణ మృతదేహాన్ని దుప్పటిలో చుట్టి, మోటార్ సైకిల్‌పై విజయవాడలోని స్వర్గపురి శ్మశానవాటికకు తరలించి పూర్తిగా దహనం చేశారు. ఆధారాలు లేకుండా చేసేందుకు సీసీటీవీ ఫుటేజ్‌లు, ఫోటోలను కూడా తొలగించే ప్రయత్నం చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడిగా సీఐ నాగరాజును (ూ1) పేర్కొంటూ, మరో ఆరుగురితో కలిపి మొత్తం 7 మందిపై సిట్ అధికారులు విజయవాడ కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. సీబీఐ దర్యాప్తు కోరుతూ తల్లి విజయలక్ష్మి దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు విచారణ పూర్తి చేసి తీర్పును రిజర్వ్ చేసింది. ఈ లోపే ఈ కేసు సుప్రీంకోర్టుకి చేరింది.

# నిలబడదాం.. పోరాడుదాం!

**మొదటి పేజీ తరువాయి...**

పాలనలో గతంలో ఎన్నడూ జరగని మార్పులు తీసుకొచ్చాం. రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థను మార్చాలన్న చిత్తశుద్ధితో పని చేశాం. రాజకీయాల్లో నాయకుడి మీద, పార్టీ మీద విశ్వసనీయతను పెంచేందుకు కృషి చేశాం. గతంలో మేనిఫెస్టో అంటే ఎన్నికల సమయంలో ఇష్టానుసారంగా హామీలు ఇవ్వడం, ఎన్నికలు ముగిసిన తర్వాత దాన్ని చెత్తబుట్టలో పడేయడం అనే పరిస్థితి ఉండేది. ఆ పరిస్థితిని మార్చింది వైయస్సార్‌సీపీ ప్రభుత్వం. మేనిఫెస్టోను కేవలం రెండు పేజీల్లో, ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా తీసుకొచ్చాం. దాన్ని ఒక భగవద్గీతగా, ఖురాన్‌గా, బైబిల్‌గా భావించి 99 శాతం హామీలను అమలు చేశాం. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు అంతటి ప్రాధాన్యం ఇచ్చిన ప్రభుత్వం మనది.

**వైసీపీ ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి**

ఉత్తరాంధ్ర అభివృద్ధికి మన ప్రభుత్వం చేసిన కృషి అందరికీ తెలిసిందే. దాని గురించి మీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మన హయాంలో ఏం చేశామో మీరే ప్రజలకు వివరించగలరు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మూలపేట పోర్టు వరకు, అదానీ డేటా సెంటర్ నుంచి అనేక అభివృద్ధి కార్యక్రమాల వరకు ఉత్తరాంధ్రలో మన ప్రభుత్వం చేపట్టిన పనులు కనిపిస్తాయి. విశాఖపట్నంలో ఏకంగా 1.30 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చి, ఇళ్లు మంజూరు చేశాం. కేజీహెచ్ అభివృద్ధికి చర్యలు చేపట్టాం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులను మెరుగుపరిచేందుకు నాడు--నేడు కార్యక్రమాన్ని అమలు చేశాం. ఎన్నో ఏళ్లుగా ఉద్దానం ప్రాంత ప్రజలను వేధిస్తున్న కిడ్నీ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాం. కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌ను తీసుకొచ్చాం. కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో హీర మండలం నుంచి గ్రావిటీ ద్వారా ఉద్దానం వరకు నీరు తీసుకొచ్చాం. ఇందుకోసం రూ.600 కోట్లకు పైగా ఖర్చు చేశాం. ఇంకా గిరిజన విశ్వవిద్యాలయం, గిరిజన ఇంజినీరింగ్ కళాశాల, వైద్య కళాశాలలు వంటి విద్యా సంస్థల అభివృద్ధికి కృషి చేశాం. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, వైద్య కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులు.. ఇలా ఏ రంగాన్ని చూసినా మన ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు కనిపిస్తాయి. అందుకే మన హయాంలో చేసిన మంచి మనకు శ్రీరామరక్షగా ఉంటుంది. దేవుడి దయ, ఆశీస్సులు ఎప్పుడూ మనకు అండగా ఉంటాయి.

**ఎన్నికల సక్రమ నిర్వహణ అనుమానమే:**

విశాఖపట్నంలో మేయర్, కార్పొరేషన్ వ్యవహారాల్లో చంద్రబాబు వ్యవహరించిన తీరును ప్రజలు గమనించారు. అధికారాన్ని అడ్డు పెట్టుకొని ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన వ్యవస్థలను తమ అధీనంలోకి తీసుకునే ప్రయత్నం చేశారు. వీటన్నింటి నేపథ్యంలో ఎన్నికలు ఎంతవరకు స్వేచ్ఛగా, సక్రమంగా జరుగుతాయన్న నమ్మకం కలగడం లేదు. అయితే ప్రజాస్వామ్యాన్ని దెబ్బ తీసి, అధికార దుర్వినియోగానికి పాల్పడితే తాత్కాలికంగా ఏదైనా ప్రయోజనం కలగవచ్చేమో కానీ, అది శాశ్వతంగా నిలబడదు. అందుకు ఇదే ఒక ఉదాహరణ: 2019 ఎన్నికలకు ముందు నంద్యాల ఉప ఎన్నికను గుర్తు చేసుకోండి. నా పాదయాత్ర ప్రారంభానికి కొద్ది రోజుల ముందు ఆ ఉప ఎన్నిక జరిగింది. అప్పట్లో అధికార దుర్వినియోగం ఏ స్థాయిలో జరిగిందో అందరం చూశాం. ఆ ఉప ఎన్నికలో మన పార్టీ ఓడిపోయింది. ఆ తర్వాత నా పాదయాత్ర జరిగింది. దాదాపు ఒకటిన్నర సంవత్సరానికి జరిగిన సాధారణ ఎన్నికల్లో అదే నంద్యాలలో 36 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించాం. రాష్ట్రవ్యాప్తంగా కూడా మన పార్టీ ఘనవిజయం సాధించింది. ప్రజాస్వామ్యంలో అధికార దుర్వినియోగం, పోలీసుల సహాయంతో దౌర్జన్యాలు చేయడం ద్వారా తాత్కాలిక ఫలితాలు సాధించవచ్చేమో కానీ, ప్రజల తీర్పును శాశ్వతంగా అడ్డుకోలేరు.

**విశాఖను దోచి పెడుతున్నారు:**

గీతం వర్సిటీ. 55 ఎకరాల భూమి. కబ్జా చేశారు. దాని విలువ కనీసం రూ.5 వేల కోట్లు. దాన్ని అడ్డగోలుగా నచ్చిన వారికి, లోకేష్ తోడల్లుడికి ఇచ్చేశారు. ఆ స్థాయిలో బరి తెగించారు. విశాఖపట్నంలో 99 పైసలకే భూములు కేటాయించడం, గీతం భూముల వ్యవహారం వంటి అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి. అంత అవినీతి ప్రభుత్వం ఇది. అయితే ఇవి ఊర్కే ఎక్కడికి పోవు. తప్పకుండా చుట్టుకుంటాయి. చేసిన పాపాలు, అక్రమాలు ఎక్కడికి పోవు. కచ్చితంగా అన్నింటికీ బాధ్యత వహించాల్సి ఉంటుంది. స్థానిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ ఒక విషయం స్పష్టంగా చెబుతున్నాను. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీకు అన్ని విధాలా అండగా ఉంటుంది. ఎమ్మెల్యే అభ్యర్థుల నుంచి పార్టీ అగ్రనాయకత్వం వరకు, నా వరకు ప్రతి ఒక్కరూ కార్యకర్తలకు తోడుగా ఉంటాం. ఎన్నికల సమయంలో ఎవరైనా అన్యాయానికి పాల్పడితే, ఆ ఘటనల వివరాలను వెంటనే నమోదు చేయండి. ఏ అధికారి, ఏ పోలీసు అధికారి ఏ విధంగా వ్యవహరించారు? ఎలాంటి అన్యాయం జరిగింది? అనే వివరాలను మర్చిపోకముందే డిజిటల్ డైరీలో నమోదు చేయండి. భవిష్యత్తులో వాటిని పరిశీలించి చట్టప్రకారం బాధ్యతను నిర్ధారించేలా చర్యలు తీసుకుంటాం. పోలీసు అధికారులకు ముందుగా విజ్ఞప్తి చేయండి. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ తీర్పును స్వేచ్ఛగా ఇచ్చేలా సహకరించాల్సిన బాధ్యత పోలీసులదే. పోలీసులు తమ ధర్మాన్ని నిర్వర్తించాలి. వారి టోపీపై ఉన్న సింహాలకు మాత్రమే తలవంచాలి. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి అన్యాయం చేయకూడదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి ఎవరైనా అన్యాయానికి పాల్పడితే, వారి చర్యలను డిజిటల్ డైరీలో నమోదు చేయాలి. మన ప్రభుత్వం వచ్చాక ఆ డిజిటల్ డైరీలో నమోదైన అంశాలను పరిశీలించి, చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. జగన్ 2.0లో కార్యకర్తకు అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. కార్యకర్తల ప్రయోజనాలకు అండగా పార్టీ నిలుస్తుంది.

**విశాఖలో నీటి ఎద్దడి ప్రభుత్వ వైఫల్యం:**

విశాఖపట్నంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా విశాఖలో తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మూడు రోజులకు ఒకసారి నీరు సరఫరా అయ్యే పరిస్థితి నెలకొంది.

పోలవరం ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించాలి. ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తు వరకు నిర్మిస్తే అదనంగా 75 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది. అప్పుడు ఆ నీటిని గ్రావిటీ ద్వారా విశాఖపట్నం నుంచి ఉత్తరాంధ్ర ప్రాంతాలకు అందించే వెసులుబాటు కలుగుతుంది. కానీ ప్రాజెక్టు ఎత్తు తగ్గించే నిర్ణయంతో ఆ 75 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని జగన్ విమర్శించారు. అలా ఒకవైపు పోలవరంలో అదనపు నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోతుంటే, మరోవైపు విశాఖపట్నంలో ప్రజలకు మూడు రోజులకోసారి తాగునీరు అందించే పరిస్థితి నెలకొంది.

# హై అలెర్ట్..!

**మొదటి పేజీ తరువాయి...**

వెల్లడించారు. ఇది బుధవారం రాత్రి 11-12 గంటల సమయంలో ఉత్తర కోస్తా -- దక్షిణ ఒడిశా తీర ప్రాంతలైన విశాఖపట్నం-గోపాల్‌పూర్ మధ్య కళింగపట్నం సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు. ఆర్టీజీఎస్‌అవేర్-విపత్తుల నిర్వహణ సంస్థ సమన్వయంతో తీవ్ర వాయుగుండంపై క్షేత్రస్థాయిలోని అధికారులకు, ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలను జారీ చేస్తున్నట్లు వెల్లడించారు. తీవ్రవాయుగుండం తీరం దాటినప్పటికి భారీ వర్షాల కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు మరో 48 గంటలు పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున చెట్లు , హోర్డింగ్స్ వద్ద నిలబడరాదన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర సహాయక చర్యల కోసం శ్రీకాకుళంలో 3, అల్లూరి 2, విశాఖ 2, పోలవరం1, అనకాపల్లిలో ఒకటి మొత్తంగా 5 ఎస్డీఆర్ఎఫ్, 4 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ప్రభావిత జిల్లాల్లో సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ప్రజలు సమాచారం కోసం రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 4250101 సంప్రదించాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. గురువారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల, పల్నాడు జిల్లాల్లో మోస్తరు వర్షాలు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. బుధవారం సాయంత్రం 7 గంటల నాటికి శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరులో 88.2మిమీ, లక్ష్మీనర్సుపేటలో 73.7మిమీ, ఎన్టీఆర్ జిల్లా పుట్రేలలో 67.6 మిమీ, రెడ్డిగూడెంలో 64.1 మిమీ, ఎ.కొండూరులో 62.8మిమీ, ఏలూరు జిల్లా ఏదులగూడెంలో 57 మిమీ, కృష్ణా జిల్లా పెదయెరుకపాడులో 53.7మిమీ , ఎన్టీఆర్ జిల్లా కొర్లమండలో 50.7మిమీ, చందర్ల 49మిమీ, శ్రీకాకుళం జిల్లా మందసలో 44.7మిమీ చొప్పున వర్షాలు నమోదైనట్లు వివరించారు. మంగళవారం ఉదయం 8:30 గంటల నుంచి బుధవారం ఉదయం 8:30 గంటల వరకు నమోదైన అత్యధిక వర్షపాతం వివరాలు జిల్లా వారీగా వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా పలాసలో 141మిమీ, అల్లూరి జిల్లా జి.మాడుగులలో 100మిమీ, విశాఖ జిల్లా భీమునిపట్నంలో 97మిమీ, ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలో 94మిమీ, పోలవరం జిల్లా కూనవరంలో 91మిమీ, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంలో 89మిమీ, పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో 80మిమీ, అనకాపల్లి జిల్లా సబ్బవరంలో 78మిమీ, కోనసీమ జిల్లా అయినవిల్లిలో 76మిమీ, మన్యం జిల్లా బలిజిపేటలో 75మిమీ చొప్పున నమోదైందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.

# ఈసీలో విబేధాలు?

**మొదటి పేజీ తరువాయి...**

కమిషనర్లు ఫిర్యాదు చేసినట్లు వచ్చిన మీడియా నివేదిక సంచలనం సృష్టిస్తోంది. ఈ కథనం ఆధారంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే, అధికార ప్రతినిధి సౌరభ్ దాస్ సోషల్ మీడియా వేదికగా సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్య ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను 'భారత శత్రువు'గా అభివర్ణిస్తూ అభిజీత్ దిప్కే ఎక్స్ వేదికగా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "ఓటర్ల జాబితా నుంచి దాదాపు 12 కోట్లకు పైగా పేర్లను తొలగించారు. ఇది 2024 లోక్‌సభ ఎన్నికల్లో నమోదైన 97 కోట్ల మంది ఓటర్లలో దాదాపు 12.4 శాతానికి సమానం. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏకు, ప్రతిపక్షాలకు మధ్య ఓట్ల వ్యత్యాసం కేవలం 2 శాతం మాత్రమే. జ్ఞానేష్ కుమార్ ఎన్నికలను నిర్వహించడం లేదు, స్వయంగా స్క్రిప్ట్ రాస్తున్నారు" అని దిప్కే ఆరోపించారు. మరోవైపు, సీజేపీ అధికార ప్రతినిధి సౌరభ్ దాస్ ఒక వీడియోను షేర్ చేస్తూ.. "జ్ఞానేష్ బ్రో.. ఇది ముగిసింది. భారత ఎన్నికల సంఘం పారదర్శకతను కోల్పోయింది. మన ఓట్లను, ఓటు హక్కును దొంగిలిస్తున్నారు" అని విమర్శించారు.

**అసలు దర్యాప్తు నివేదికలో ఏముంది?**

ప్రముఖ ఆంగ్ల దినపత్రిక ప్రచురించిన దర్యాప్తు కథనం ప్రకారం.. కేంద్ర ఎన్నికల సంఘంలో తీవ్ర అంతర్గత విభేదాలు ఉన్నాయి. ముగ్గురు సభ్యుల కమిషన్‌లో ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి గడిచిన 10 నెలల కాలంలో సీఈసీ తీసుకున్న నిర్ణయాలపై కనీసం 14 సార్లు అధికారికంగా తమ అభ్యంతరాలను నమోదు చేశారు. దేశవ్యాప్తంగా 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) డ్రైవ్‌లో దాదాపు 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను ముసాయిదా జాబితా నుంచి తొలగించారు. ఫారమ్ 6లో చేసిన మార్పులపై కూడా ఈ ఇద్దరు కమిషనర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కొత్త ఓటర్లు తమ లేదా తమ తల్లిదండ్రుల, తాతముత్తాతల పేర్లు 'గత ఎస్ఐఆర్' ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో తెలపాలనే నిబంధనను అనుమతి లేకుండా చేర్చారని, ఇది తొలిసారి ఓటు వేసేవారిని వేధించడమే అవుతుందని హెచ్చరించారు. అంతేకాకుండా, ఓటర్ల జాబితా నిర్వహణ వ్యవస్థ 'ఈఆర్‌వోనెట్' (జు=ూచీవ్) కేంద్రీకరణ నిర్ణయం కూడా జాబితాల పారదర్శకతను దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

**ఆరోపణలను ఖండించిన ఈసీ వర్గాలు**

ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం వర్గాలు తోసిపుచ్చాయి. ఎస్ఐఆర్ ప్రక్రియతో సహా ఎన్నికల సంఘం తీసుకున్న అన్ని నిర్ణయాలకూ ముగ్గురు ఎన్నికల కమిషనర్ల ఆమోదం ఉందని స్పష్టం చేశాయి. నకిలీ, మరణించిన లేదా అనర్హులైన ఓటర్ల పేర్లను గుర్తించి తొలగించేందుకు ఈ ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రారంభించారు. గతేడాది జూన్ నెలలో బీహార్‌లో ప్రారంభమైన ఈ ప్రక్రియను ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకు విస్తరించారు. అయితే ఈ ప్రక్రియను అధికార బీజేపీకి ప్రయోజనం చేకూర్చేలా వాడుకుంటున్నారని ప్రతిపక్షాలు ఆరోపించగా, ఈసీతో పాటు బీజేపీ ఆ ఆరోపణలను తిరస్కరించాయి.

# రాష్ట్రాలకు ఇన్ చార్జిల నియామకం

**(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)**

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులకు అధిష్ఠానం రాష్ట్రాల బాధ్యతలను అప్పగించింది. 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు కొత్తగా ఇన్‌ఛార్జ్‌లు,కో-ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. ఏపీకి ఇన్‌ఛార్జ్‌గా అరవింద్ భదౌరియా, తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా సునీల్ భన్సల్, సహ ఇన్చార్జులుగా రేఖ శర్మ, అభయ్ పాటిల్‌లను నియమించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పేరిట బుధవారం ఓ ప్రకటన విడుదలైంది. పశ్చిమ బెంగాల్ బాధ్యతలను కూడా సునీల్ భన్సల్‌కు అప్పగించింది అధిష్ఠానం. స్మృతి ఇరానీ హరియాణా, ఛత్తీస్‌గఢ్‌లకు ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు ఇచ్చింది. బీజేపీ కొత్త ఇన్‌ఛార్జ్‌ల లిస్టులో తెలుగువారికి అవకాశాలు దక్కాయి. సీనియర్ నేత రామ్ మాధవ్ తమిళనాడు బీజేపీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. సహ ఇన్‌ఛార్జ్‌గా ఎంపీ డీకే అరుణకు అవకాశం కల్పించారు. ఏపీ ఎంపీ పురందేశ్వరికి ఒడిశా ఇన్‌ఛార్జ్‌గా, కర్ణాటక సహ ఇన్‌ఛార్జ్‌గా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లును అధిష్ఠానం నియమించింది.

# టెక్కలిలో రోడ్డు ప్రమాదం

**మొదటి పేజీ తరువాయి...**

వెంటనే రైల్వే పోలీసులు, రైల్వే భద్రతా బలగాలు, స్థానిక పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు, స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. టెక్కలి పట్టణ శివారులోని బర్మా కాలనీ సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ వద్ద ఈ ప్రమాదం సంభవించింది. ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులు రైల్వే ట్రాక్ వైపు వెళ్లారు. అదే సమయంలో వేగంగా వస్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర దాడికి నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన నలుగురు విద్యార్థులను పోలీసులు గుర్తించారు. విశాఖరావు, దిలీప్, శరత్, శివగా గుర్తించారు. ప్రమాదం జరిగిందనే వార్త తెలియగానే విద్యార్థుల కుటుంబసభ్యులు, బంధువులు, స్థానికులు సంఘటనా స్థలానికి భారీగా తరలివచ్చారు. కళ్లముందే చేతికి అందివచ్చిన పిల్లలు మృతదేహాలుగా పడి ఉండడంతో బాధిత కుటుంబాల రోదనలు మిన్నంటాయి. పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం పరీక్షల నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ సంఘటనతో టెక్కలి ప్రాంతమంతా తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. రైల్వే అధికారులు, పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదం జరిగిన తీరుపై, రైలు వస్తున్న సమయంలో విద్యార్థులు గమనించకపోవడానికి గల కారణాలపై విచారణ జరుపుతున్నారు.

**సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి**

టెక్కలి సమీపంలో రైలు ఢీకొని నలుగురు విద్యార్థులు మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైలు ఢీకొని విశాఖరావు, దిలీప్ కుమార్, శివ, శరత్ కుమార్ అనే నలుగురు విద్యార్థులు మృతి చెందడం విషాదకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఘటనపై అధికారులను అడిగి సీఎం చంద్రబాబు వివరాలు తెలుసుకున్నారు. రైలు రాకను గమనించలేకపోవడంతో ప్రమాదం జరిగిందని అధికారులు వివరించారు. ప్రమాదంలో సాల్మన్‌రాజ్ అనే మరో విద్యార్థి గాయపడ్డారని, అతనికి ప్రస్తుతం టెక్కలి డీహెచ్‌లో చికిత్స అందిస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. సాల్మన్‌రాజుకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం సూచించారు. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, మద్దతుగా నిలవాలని అధికారులను ఆదేశించారు.

# ఇన్‌ఫ్లూయెన్సర్లకు పేమెంట్లు

**మొదటి పేజీ తరువాయి...**

తెలిపింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా ప్రయోజన కార్యక్రమాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడమే ఈ పాలసీ ప్రధాన ఉద్దేశంగా ప్రభుత్వం పేర్కొంది. ఈ పాలసీలో భాగంగా.. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విశ్వసనీయత ఉన్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను గుర్తించి, వారికి ధ్రువీకరణ కల్పించే విధానం ఉండనుంది. అయితే ఎవరు పడితే వారు ఇన్‌ఫ్లుయెన్సర్‌గా గుర్తింపు పొందే అవకాశం ఉండదు. ఇందుకోసం నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా గుర్తింపు, ధ్రువీకరణ ప్రక్రియ చేపట్టనున్నారు. మరోవైపు ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఉన్న ఫాలోవర్ల సంఖ్య ఆధారంగా వారిని వివిధ కేటగిరీలుగా విభజించనున్నారు. ఒక్కో కేటగిరీకి అనుగుణంగా ప్రభుత్వం నుంచి చెల్లింపులు చేయనున్నారు. లక్షకు పైగా ఫాలోవర్లు ఉన్న ఇన్‌ఫ్లుయెన్సర్లకు గరిష్ఠంగా రూ.15 వేల వరకు చెల్లించే అవకాశం ఉంది. అలాగే 50 వేల నుంచి 99,999 ఫాలోవర్లు ఉన్న వారికి రూ.7,500 వరకు చెల్లించనున్నారు. 25 వేల నుంచి 49,999 ఫాలోవర్లు ఉన్న ఇన్‌ఫ్లుయెన్సర్లకు రూ.5 వేల వరకు, 10 వేల నుంచి 24,999 ఫాలోవర్లు ఉన్న వారికి రూ.2,500 వరకు చెల్లించేలా పాలసీలో కేటగిరీలను రూపొందించారు. అంటే.. సోషల్ మీడియాలో ఫాలోవర్ల సంఖ్యతో పాటు విశ్వసనీయతకు కూడా ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని ఎక్కువ మందికి చేరేలా ఇన్‌ఫ్లుయెన్సర్లను ఒక కమ్యూనికేషన్ వేదికగా ఉపయోగించుకోవడం ఈ విధానం ద్వారా లక్ష్యంగా కనిపిస్తోంది. ప్రస్తుతం సోషల్ మీడియా వినియోగం భారీగా పెరిగిన నేపథ్యంలో.. సంప్రదాయ ప్రచార పద్ధతులతో పాటు డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంపై ప్రభుత్వాలు దృష్టి పెడుతున్నాయి. ఏపీలోనూ ప్రభుత్వ కార్యక్రమాలను యువతకు, ముఖ్యంగా డిజిటల్ వేదికలపై చురుకుగా ఉండే వర్గాలకు చేరువ చేయడంలో ఈ పాలసీ కీలకంగా మారే అవకాశం ఉంది. అయితే ఈ పాలసీ కింద ఇన్‌ఫ్లుయెన్సర్ల ఎంపిక, ధ్రువీకరణకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు, అర్హత ప్రమాణాలు, చెల్లింపుల విధానం తదితర అంశాలపై మరిన్ని వివరాలు ప్రభుత్వం వెల్లడించాల్సి ఉంది.

# స్థానికం గెలుపు బాధ్యత ఇన్‌చార్జి మంత్రులదే

**మొదటి పేజీ తరువాయి...**

వేగవంతం చేసేందుకు క్యాబినెట్ భారీగా నిధులు కేటాయించింది. అమరావతి రాజధాని పరిధిలోని గ్రామాల్లో రూ.1,548 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు ఆమోదం లభించింది. రాజధాని మౌలిక సదుపాయాల కోసం అదనంగా రూ.644.98 కోట్లు కేటాయించారు. ప్రతిష్ఠాత్మక శాసనసభ భవన స్పైర్, రూఫ్, లిఫ్ట్ నిర్మాణ పనుల కోసం రూ.661 కోట్లకు ఆమోదం తెలిపారు. భూసమీకరణ కింద భూములిచ్చిన రైతులకు కనీస యాన్యుటీ చెల్లించేలా నిబంధనలలో సవరణలు చేశారు. రాయలసీమ తాగు, సాగునీటి అవసరాలను తీర్చే హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పురోగతిపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా చర్చించారు. హంద్రీనీవా ఫేజ్-×× మిగిలిన పనుల కోసం రూ.1,323.75 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరైన నేపథ్యంలో పనులను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. శ్రీనివాసపురం రిజర్వాయర్ టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి, 2027 నాటికి పనులను పూర్తి చేయాలని గడువు విధించారు. రాయచోటి నియోజకవర్గం ఎచీూా మెయిన్ కెనాల్ 490 - 535 కిలోమీటర్ల మధ్య రూ.350 కోట్ల విలువైన పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు చంద్రబాబు. శ్రీనివాసపురం, అడవిపల్లి రిజర్వాయర్లను హంద్రీనీవాతో అనుసంధానించి, మార్గమధ్యంలోని దాదాపు 25 వేల ఎకరాలకు పైగా ఉన్న ఖాళీ చెరువులను నీటితో నింపేలా ప్రణాళిక సిద్ధం చేశారు. రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం చంద్రబాబు మంత్రులకు దిశానిర్దేశం చేశారు. తొలిదశలో మున్సిపాలిటీలు, రెండో దశలో జెడ్పీటీసీ, మూడో దశలో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. కూటమిలోని మూడు పార్టీలు అత్యంత ఐక్యతతో పనిచేసి, అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యతను ఇన్‌ఛార్జ్ మంత్రులు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాజకీయాల ముసుగులో నేరాలకు పాల్పడే వారిపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగళూరులో కూర్చొని రౌడీషీటర్లు, క్రిమినల్స్‌తో ప్రతిపక్ష నేత నేరాలు చేయిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తులకు చేటు కలిగించే చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే, ఆ నష్టాన్ని సదరు వ్యక్తుల నుంచే వసూలు చేసేలా కఠినమైన చట్టం తీసుకురావాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించి పంటలు వేసేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. అంతేకాకుండా మదనపల్లిలో ఏర్పాటు చేయనున్న ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు అక్టోబర్ 2న శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు.

## హంద్రీ-నీవా సుజల స్రవంతి

# పనులపై సీఎం చంద్రబాబు ఆరా...!

### 2027లోగా పూర్తి చేయాలని ఆదేశం

**అమరావతి, సెప్టెంబర్ 23, జయ జయహే :**

హంద్రీ--నీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్ ) ఫేజ్--2 పనుల పురోగతి, శ్రీనివాసపురం రిజర్వాయర్‌కు సంబంధించిన టెండర్ ప్రక్రియ, పనుల పూర్తిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్--2లో మిగిలిన పనులకు రూ.1,323.75 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరైన నేపథ్యంలో, పనులను వేగవంతం చేయాలని సీఎం సూచించారు. ముఖ్యంగా శ్రీనివాసపురం రిజర్వాయర్ పనులను 2027 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాయచోటి నియోజకవర్గ పరిధిలోని హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ 490--535కిలోమీటర్ల వరకు సుమారు రూ.350 కోట్ల విలువైన పనులు కూడా సమగ్రంగా చేపట్టేలా చర్యలు




తీసుకోవాలని సూచించారు. హంద్రీ--నీవా సుజల స్రవంతి పనులు పూర్తయితే తాగునీరు, సాగునీటి అవసరాలు తీరడంతో పాటు సుమారు 25 వేల ఎకరాల ఖాళీ చెరువులను నింపి ప్రజలకు నీటి భరోసా కల్పించేందుకు అవకాశం ఉంటుందని మంత్రి మండిపల్లి తెలిపారు. శ్రీనివాసపురం, అడవిపల్లి




రిజర్వాయర్లను హంద్రీ--నీవా సుజల స్రవంతి కెనాల్‌తో అనుసంధానం చేసి, మార్గమధ్యంలోని చెరువులను నింపేలా కార్యాచరణ చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు.ఈ పనులకు ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకి, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి మంత్రి మండిపల్లి కృతజ్ఞతలు తెలిపారు.



## భోగాపురంలో విస్తృతం అవుతున్న విమానయాన సేవలు

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

### మూడేళ్ల తర్వాత భోగాపురం నుంచి ఢిల్లీకి ఆకాశ ఎయిర్ విమాన సర్వీసులు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 23, జయ జయహే**

భోగాపురం విమానాశ్రయం నుంచి ఢిల్లీకి ఆకాశ ఎయిర్ నేరుగా విమాన సర్వీసులను ప్రారంభించనుండటం సంతోషకరంగా ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజలకు ఢిల్లీ ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడంతో పాటు, ప్రయాణికులకు మరింత ఎంపిక, సౌకర్యాన్ని ఈ కొత్త విమాన సర్వీసు అందిస్తుందని మంత్రి పేర్కొన్నారు. అక్టోబర్ 25వ తేదీ నుంచి ఈ సర్వీసులు ప్రారంభం కానుండగా.. ఉదయం 5:55 కు డిల్లీ లో ప్రారంభమై.. 8:20 కి భోగాపురం చేరుకోనుంది. మళ్ళీ భోగాపురంలో 09:05 నిమిషాలకు ప్రారంభమై.. 11:30 కు ఢిల్లీ చేరుకుంటుంది. భోగాపురం విమానాశ్రయం ద్వారా దేశంలోని ప్రధాన నగరాలకు కనెక్టివిటీ మరింత విస్తరించడంతో ఉత్తరాంధ్ర ప్రాంతంలో విమానయాన రంగం, పర్యాటకం, వాణిజ్యం, ఉపాధి అవకాశాలకు మరింత ఊతం లభిస్తుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు.ముఖ్యంగా మూడు సంవత్సరాల విరామం తర్వాత ఆకాశ ఎయిర్ తిరిగి విశాఖపట్నం ప్రాంతంలో తన విమాన సేవలను ప్రారంభించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయం అభివృద్ధితో ఉత్తరాంధ్రను దేశంలోని వివిధ ప్రాంతాలతో మెరుగైన వైమానిక కనెక్టివిటీతో అనుసంధానించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా విమాన సర్వీసులు, గమ్యస్థానాల సంఖ్యను మరింత పెంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

## మాజీ సీఎం జగన్ కలిసిన మళ్ళ

**తాడేపల్లి (జయ జయహే)**

తాడేపల్లి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో విశాఖ జిల్లా ముఖ్య నాయకులు సమావేశం సందర్బంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ శాసనసభ్యులు మళ్ల విజయప్రసాద్





## ముంపు ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సెంట్రల్ "మార్నింగ్ డ్రైవ్"

### అవసరమైన సరుకులు అందజేత

**గార - (జయ జయహే)**

శ్రీకాకుళం జిల్లా గార మండలం, బలరాంపురం గ్రామంలో, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ బృందం బుధవారం ఉదయం మార్నింగ్ డ్రైవ్ నిర్వహించి, బాధిత పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యవసర సరుకులు అందజేసారు. సరుకులు పంపిణీ అనంతరం లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షులు లయన్ నటుకుల.మోహన్ బృందం మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండగా, కొన్ని గంటల్లో తీరం దాటనున్న క్రమంలో వచ్చే రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసిందని, ఈ నెల 26 వరకు మత్స్యకారులను వేటకు వెళ్లొద్దన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చన్నాయుడులు పరిస్థితులను సమీక్షిస్తున్నారని, నియోజకవర్గ శాసనసభ్యులు గొండు.శంకర్, జిల్లా కలెక్టర్ తోపాటుగా, ఇతర అధికారులు తీర ప్రాంతాల్లో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారన్నారు. మార్నింగ్ డ్రైవ్ లోభాగముగా లయన్ బాడాన.దేవభూషణ్, జివిన్వి జ్యుయలర్స్ లయన్ ఊన్న.కిరణ్ కుమార్, లయన్ మన్మథకుమార్ మిశ్రో అందించిన సహకారంతో పాలు, అరటిపళ్ళు, చిన్నారులకు రస్కులు, రొట్టె, బిస్కట్ లను అందించామని తెలిపారు. ముంపు ప్రాంతాల మార్నింగ్ డ్రైవ్ లో లయన్ బరాటం.విశ్వేశ్వర రావు, లయన్ బరాటం.మాధవి, లయన్ రౌతు.శ్రీనివాసరావు, ముంపు ప్రాంతాల బాధితులు, స్థానికులు పాల్గొన్నారు.



## మహా అన్నప్రసాదం వితరణ

**విశాఖపట్నం (జయ జయహే)**

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వీఎంఆర్‌డీఏ కార్యాలయ ఆవరణలో బుధవారం అన్నప్రసాద వితరణ జరిగింది. వీఎంఆర్‌డీఏ కార్యాలయ ఆవరణలో చవితి ఉత్సవాలను పురస్కరించుకుని జరిగిన అన్నప్రసాద వితరణలో అదనపు కమిషనర్ దాట్ల కీర్తి, ఓఎస్‌డీ కృష్ణనాయక్, కార్యదర్శి మురళీకృష్ణ, అదనపు కార్యదర్శి రుషిబాబు, సి.ఈ. వినయ్‌కుమార్, ఎస్.ఈ.లు మధుసూధనరావు, రాంబాబు, సీయూపీ దివ్యలత, డీఎఫ్ఓ రమణమూర్తి తదితరులు పాల్గొని అన్నప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు. సుమారు వెయ్యి మందికిపైగా భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు. వీఎంఆర్‌డీఏకు చెందిన అన్ని విభాగాల ఉద్యోగులతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, సిబ్బంది కూడా పాల్గొని అన్నప్రసాదాన్ని భక్తితో స్వీకరించారు.

## జగన్‌ను కలిసిన వైసీపీ క్రిస్టియన్ నేత జాన్ వెస్లీ

**తాడేపల్లి, సెప్టెంబర్ 23, జయ జయహే**

తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో విశాఖ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం సందర్భంగా బుధవారం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు డా. బొల్లవరపు జాన్ వెస్లీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని క్రైస్తవ మైనార్టీలకు సంబంధించిన పలు అంశాలు, వారి సమస్యలు, సామాజిక



పరిస్థితులపై జాన్ వెస్లీ జగన్‌తో చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా క్రైస్తవ మైనార్టీల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, విద్యా, సామాజిక అభివృద్ధికి సంబంధించిన అంశాలను పార్టీ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. విశాఖ జిల్లా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నేపథ్యంలో జరిగిన ఈ భేటీలో పార్టీకి సంబంధించిన పలు అంశాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. క్రైస్తవ మైనార్టీల సమస్యలను ఎప్పటికప్పుడు పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని జాన్ వెస్లీ తెలిపారు.

## విశాఖ అభివృద్ధిని ఓర్వలేక జగన్ వాఖ్యలు

### వైకాపా హాయంలో విశాఖను దోచుకున్నారు

### వీఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 23, జయ జయహే**



విశాఖ అభివృద్ధిపై రాజకీయ విమర్శలు కాకుండా వాస్తవాలను ప్రజల ముందుంచాలని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ ఒక ప్రకటనలో ఆరోపించారు. విశాఖ అభివృద్ధి, తాగునీటి సమస్య, భూముల వ్యవహారాలపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ ఆరోపణలు చేయడం కంటే, గత ప్రభుత్వ హయాంలో విశాఖకు ఏమి చేశారు, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏమి చేస్తోంది అనే విషయాలను అభివృద్ధి పనుల ఆధారంగా ప్రజల ముందు ఉంచాలని ఆయన సూచించారు. నగర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం భారీ స్థాయిలో తాగునీటి మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు చేపడుతోందని తెలిపారు.



## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం

**మాడుగుల సెప్టెంబర్ 23 జయ జయహే**

మాడుగుల మండలం ఎం కృష్ణాపురం గ్రామంలో 32 లక్షల రూపాయలతో నూతన పంచాయితీ భవనం, కింతలి గ్రామంలో హైస్కూల్లో సుమారు 42 లక్షల రూపాయలతో అదనపు తరగతి గదులు, 20 లక్షల రూపాయలతో నూతన పంచాయతీ భవనంతో కలసి మొత్తం సుమారు 94 లక్షల రూపాయలతో పలు భవనాలు నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తూల తాతయ్య బాబు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ పి అప్పలరాజు, ఎంపీపీ టీవి రాజారాం, మండల పార్టీ నాయకులు ఎన్ సన్యాసిరావు, పి రమేష్, జగన్నాథ రావు, పి లక్ష్మీనారాయణ, ఎంపిటిసి మైచర్ల సన్యాసిరావు బిజెపి నాయకులు మెల్లిపాక స్వామి జనసేన నాయకులు శివాజీ ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టెక్కలి సమీపంలో ఘోర రైలు ప్రమాదం నలుగురు మృతి

### మృతులు డమర గ్రామానికి చెందిన యువకులు

### తీవ్ర గాయాలు పాలైన యువకుని ఆసుపత్రి కి తరలింపు

**టెక్కలి సెప్టెంబర్ 23 జయ జయహే**

శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలంలోని జయ కృష్ణాపురం, రావివలస జంక్షన్ సమీపంలో బుధవారం రాజా రాణి ఎక్స్ ప్రెస్ రైలు ప్రమాదం జరిగింది, ఈ ప్రమాదంలో టెక్కలి మండలం డమర గ్రామానికి చెందిన దిలీప్ కుమార్,విశాఖ రావు, శరత్, శివ ,నలుగురు యువకులు ప్రమాద స్థలంలోనే మృతి చెందారు. తీవ్ర గాయాలు పాలైన సాల్మన్ రాజును టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి టెక్కలి ఆర్టీవో ఎం కృష్ణమూర్తి, సిఐ విజయకుమార్, పోలీసులు, స్థానికులు, అధికారులు రిలీఫ్ బృందం, చేరుకుని సహాయక చర్యలు అందించారు, ఆ జాగ్రత్త వల్లే ఈ ప్రమాదం మని స్థానికులు భావిస్తున్నారు. జరిగిన ప్రమాదంపై కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి, కింజరాపు అచ్చం నాయుడు, పలువురు ప్రజా ప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతినీ వ్యక్తం చేశారు.





For a pure tomorrow.. జయహో




## డ్రగ్స్, మహిళల భద్రతపై సమగ్ర కార్యాచరణ

**తిరుపతి, సెప్టెంబర్ 23, జయ జయహే**

తిరుపతి ఆపరేషన్ త్రిశూల్'లో భాగంగా డ్రగ్స్ నియంత్రణ, మహిళలు--చిన్నారుల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణపై సమగ్ర కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఎస్పీ ఎల్. సుబ్బారాయుడుతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈగల్ పోస్టర్లు, 'డ్రగ్స్ వద్దు బ్రో' బ్యానర్‌ను కలెక్టర్, ఎస్పీ ఆవిష్కరించారు.గ్రామ, వార్డు, పంచాయతీ స్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించేలా శాఖల మధ్య సమన్వయంతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మహిళా పోలీస్, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితర క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయ బృందాలను ఏర్పాటు చేసి మహిళల భద్రతకు సంబంధించిన సమస్యలను ముందుగానే గుర్తించాలని తెలిపారు. కిశోర బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలని సూచించారు.

డ్రగ్స్ నియంత్రణలో అవగాహన, కౌన్సెలింగ్, పరీక్షలు, తనిఖీలతో పాటు డ్రగ్స్ సరఫరా చేసే వ్యక్తులు, సరఫరా గొలుసుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.జిల్లాలో గుర్తించిన 48 బ్లాక్ స్పాట్ల వద్ద భద్రతా చర్యలను పరిశీలించి అవసరమైన పనులను వేగంగా పూర్తి చేయాలని, రోడ్డు ప్రమాదాలకు దారితీస్తున్న ఇంజనీరింగ్ లోపాలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ప్రమాదం జరిగిన వెంటనే 'గోల్డెన్ అవర్'లో బాధితులకు వైద్యం అందేలా పోలీస్, వైద్య, రవాణా శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణ, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణపై సమగ్ర విధానంతో చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ వినియోగదారులకు కౌన్సెలింగ్, పునరావాసం కల్పిస్తూ, సరఫరా చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు, డీటీసీ, డీఎంహెచ్ఓ, డీఈఓ, ఐసీడీఎస్ పీడీ, ఆర్అండ్‌బీ, ఎన్‌హెచ్ఏఐ, పోలీస్, రవాణా, విద్య, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బొత్సకు ఎదురుదెబ్బ!

**మొదటి పేజీ తరువాయి...**

విజయనగరం కెల్ల శ్రీనివాసరావు, కొత్తవలస నెక్కల శ్రీదేవి వైసీపీకి రాజీనామా చేశారు. అనంతరం వీరంతా టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. త్వరలో వైసీపీలో మరింత కుదుపు ఎదుర్కొంటుందని వారంతా ప్రకటించారు. అయితే జిల్లాలో వైసీపీకి చెందిన శ్రేణులు భారీగా రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా త్వరలో టీడీపీలో చేరతారనే చర్చ సాగుతోంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వైసీపీకి భారీ షాక్ ఇచ్చేందుకు శ్రేణులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సమీప బంధువు మజ్జి శ్రీనివాసరావు. ప్రస్తుతం ఆయన విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్నారు. ఇటీవల వైసీపీకి ఆయన రాజీనామా చేశారు. అనంతరం రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు సమక్షంలో మజ్జి శ్రీనివాసరావుతోపాటు ఆయన కుమార్తె టీడీపీలో చేరారు. వారిని సీఎం చంద్రబాబు కండువా కప్పి.. పార్టీలోకి ఆహ్వానించిన సంగతి తెలిసిందే. మజ్జి శ్రీనివాసరావు వైసీపీని వీడడంతో.. జిల్లాలో వైసీపీ బలం పూర్తిగా తగ్గిపోయిందనే ఓ వాదన నడుస్తోంది.

### నైరుతి రుతుపవనాల తిరోగమనంతో

# వర్షాభావ ఘంటికలు

**(ప్రతాప్)**

**దేశంలో నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రారంభమైంది. కానీ ఈసారి అవి వెనక్కి వెళుతూ ఆందోళనకరమైన నీటి సంక్షోభాన్ని మిగులుస్తున్నాయి. సెప్టెంబరు 19 నాటికి దేశవ్యాప్తంగా వర్షపాతం దీర్ఘకాలిక సగటు కంటే 15 శాతం తక్కువగా నమోదైంది. దేశ భౌగోళిక విస్తీర్ణంలో సుమారు 43 శాతం వర్షలోటును ఎదుర్కొంటోంది. జిల్లాలవారీగా పరిశీలిస్తే దాదాపు 47 శాతం జిల్లాల్లో లోటు లేదా తీవ్ర లోటు నెలకొంది. జులైలో స్వల్పంగా మెరుగైన వర్షాలు కురిసినా, జూన్, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో మేఘాలు ముఖం చాటేశాయి. ఇది కేవలం వాతావరణ గణాంకం కాదు; దేశ ఆహార, జల, ఆర్థిక భద్రతకు వినిపిస్తున్న ప్రమాద ఘంటిక.**



తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో వర్షలోటు 43 శాతానికి చేరింది. దేశంలో అత్యధిక వర్షలోటు నమోదైన రాష్ట్రాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో నిలిచింది. రాష్ట్ర వ్యవసాయ భూమిలో గణనీయమైన భాగం వర్షాధారమైనది. ముఖ్యంగా రాయలసీమలో వేరుశనగ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాల సాగు; కోస్తా ప్రాంతంలో వరి, ఉద్యాన పంటల భవిష్యత్తు వర్షాలు, జలాశయాల నిల్వలపైనే ఆధారపడి ఉంది. వం-షలోటు కొనసాగితే సాగునీటి విడుదల, విద్యుత్ అవసరం, పశుగ్రాసం, గ్రామీణ ఉపాధిపై ఒత్తిడి పెరుగుతుంది.

తెలంగాణలో జూన్ 1 నుంచి సెప్టెంబరు 16 వరకు సాధారణంగా 658.2 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా, 523.4 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. లోటు 20 శాతంగా ఉంది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 20 జిల్లాలు వర్షలోటును ఎదుర్కొంటున్నాయి. సెప్టెంబరు తొలిదశలో



లోటు 23 శాతానికి చేరగా, తరువాతి వర్షాలతో స్వల్పంగా తగ్గింది. అయినప్పటికీ పత్తి, వరి, మొక్కజొన్న, పప్పుధాన్యాల దిగుబడిపై అనిశ్చితి తొలగలేదు. వర్షం కురిసిన రోజుల సంఖ్య తగ్గి, ఒకేసారి భారీ వర్షం పడే ధోరణి పెరగడం వల్ల నీరు నేలలో ఇంకకుండా వృథాగా ప్రవహిస్తోంది.

దేశవ్యాప్తంగా ఖరీఫ్ సాగు విస్తీర్ణం 1.4 శాతం తగ్గి 10.949 కోట్ల హెక్టార్లకు పరిమితమైంది. వరి సాగు దాదాపు నాలుగు శాతం తగ్గడం ఆహార ధరలపై ప్రభావం చూపవచ్చు. వర్షలోటుతో దిగుబడులు తగ్గితే బియ్యం, పప్పులు, నూనెగింజలు, కూరగాయల ధరలు పెరుగుతాయి. రైతుల ఆదాయం తగ్గి, వినియోగదారుల వ్యయం పెరిగే ద్వంద్వ సమస్య ఏర్పడుతుంది. పశుగ్రాసం కొరత పాల ఉత్పత్తిని దెబ్బతీస్తే గ్రామీణ కుటుంబాలకు మరో ఆదాయ మార్గం సన్నగిల్లుతుంది.

ప్రతి వర్షలోటును అత్యవసర చర్యలతో ఎదుర్కోవడం శాశ్వత పరిష్కారం కాదు. రెండు తెలుగు రాష్ట్రాలు మండలాలవారీగా నీటి లభ్యతను అంచనా వేసి పంటల ప్రణాళికను దానికి అనుసంధానించాలి. తక్కువ నీటితో పండే పప్పులు, నూనెగింజలు, చిరుధాన్యాలకు గిట్టుబాటు ధరతోపాటు ప్రత్యేక ప్రోత్సాహం ఇవ్వాలి. చెరువులు, కుంటలు, కాలువలను పునరుద్ధరించి ప్రతి వర్షపు చుక్కను భూమిలోకి పంపాలి. జలాశయాల్లో పూడిక తొలగింపు, కాలువల్లో నీటి నష్టాల నివారణ, బిందు--తుంపర సేద్యానికి రాయితీలు, కరవును తట్టుకునే విత్తనాల పంపిణీని ఉద్యమంలా చేపట్టాలి.

ప్రభుత్వాలు ప్రతి గ్రామానికి జల గణన నిర్వహించి, భూగర్భజలాల స్థాయి, బోర్ల సంఖ్య, పంటల నీటి అవసరాలను బహిరంగంగా ప్రకటించాలి. కరవు ప్రభావిత మండలాల్లో పంట నష్టాన్ని వేగంగా అంచనా వేసి బీమా పరిహారం అందించాలి. తాగునీటి వనరులకు తొలి ప్రాధాన్యం ఇచ్చి, వేసవికి ముందే ప్రత్యామ్నాయ సరఫరా ప్రణాళిక సిద్ధం చేయాలి. నగరాల్లో వర్షజల సంరక్షణ వ్యవస్థను భవన అనుమతులతో ముడిపెట్టి, శుద్ధి చేసిన మురుగునీటిని పరిశ్రమలు, నిర్మాణాలు, ఉద్యానవనాలకు వినియోగించడం తప్పనిసరి చేయాలి.

ప్రజల పాత్ర కూడా నిర్ణాయకమే. ఇళ్లలో వర్షపు నీటిని నిల్వ చేయడం, లీకేజీలను వెంటనే అరికట్టడం, అవసరానికి మించి బోర్లు తవ్వకపోవడం, నీటిని పొదుపుగా వినియోగించడం అలవాటుగా మారాలి. రైతులు అధిక నీరు కోరే పంటలకే పరిమితం కాకుండా స్థానిక వాతావరణానికి సరిపోయే పంటలను ఎంచుకోవాలి. గ్రామసభలు చెరువులు, కుంటలు, వాగుల ఆక్రమణలను గుర్తించి తొలగించేలా అధికార యంత్రాంగంతో కలిసి పనిచేయాలి.

నీటి భద్రత అంటే మరిన్ని ప్రాజెక్టులు నిర్మించడం మాత్రమే కాదు; అందుబాటులో ఉన్న నీటిని శాస్త్రీయంగా, సమానంగా, పొదుపుగా వినియోగించడం. పాలక వ్యవస్థలు, రైతులు, పరిశ్రమలు, నగర ప్రజలు ఉమ్మడి బాధ్యత తీసుకోవాలి. వర్షం ఎప్పుడు పడుతుందో మన చేతుల్లో లేదు; పడిన నీటిని ఎంతకాలం నిలబెట్టుకుంటామన్నది మాత్రం పూర్తిగా మన చేతుల్లోనే ఉంది.

# ఇంధన భద్రతే భారత వ్యూహాత్మక స్వావలంబనకు పునాది

**(ప్రతాప్)**

ప్రపంచ రాజకీయాలు వేగంగా మారుతున్న ఈ సమయంలో ఇంధనం కేవలం ఒక ఆర్థిక వనరు కాదు---అది ఒక దేశ భద్రత, దౌత్యం, అభివృద్ధి, స్వావలంబనలను ప్రభావితం చేసే వ్యూహాత్మక సాధనం. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై అదనపు ఆంక్షలు, సుంకాలు విధించే అధికారాన్ని అమెరికా అధ్యక్షుడికి కల్పించే ాఱఅస-ంవఎ ా. +త్తుప్త్రుఎ ాఝఅష్ఓఅశీఅఱఅస్త్ర =బంంఖు ఖఅస ×త్తుఅ-ాష్ శీట 2026 అమెరికా కాంగ్రెస్‌లో ఆమోదం పొందడం ఈ వాస్తవాన్ని మరోసారి ముందుకు తెచ్చింది.



భారతదేశానికి ఈ పరిణామం అత్యంత కీలకం. దేశం తన చమురు అవసరాల్లో సుమారు 85 శాతం దిగుమతులపై ఆధారపడుతోంది. 2024--25లో భారతదేశపు రిఫైనింగ్ సామర్థ్యం సుమారు 258 మిలియన్ మెట్రిక్ టన్నులు సంవత్సరానికి చేరినప్పటికీ, దేశీయ ముడి చమురు ఉత్పత్తి తగ్గింది. అంటే శుద్ధి సామర్థ్యం పెరుగుతున్నా, ముడి చమురు సరఫరాలో దిగుమతుల ప్రాధాన్యం కొనసాగుతోంది.

రష్యా ఈ సరఫరా వ్యవస్థలో ముఖ్యమైన భాగస్వామిగా మారింది. 2021లో భారత చమురు దిగుమతుల్లో రష్యా వాటా సుమారు 2.5 శాతం మాత్రమే ఉండగా, 2023లో అది దాదాపు 39 శాతానికి చేరింది. 2026లో కూడా రష్యా భారతదేశానికి ప్రధాన చమురు సరఫరాదారులలో ఒకటిగా కొనసాగుతోంది. తక్కువ ధరలకు ఇంధనం లభించడం భారత ఆర్థిక వ్యవస్థకు కొంత ఊరటనిచ్చినప్పటికీ, ఒకే దేశం లేదా పరిమిత సరఫరా వనరులపై అధిక ఆధారపడటం భవిష్యత్ సంక్షోభాల్లో ప్రమాదాన్ని పెంచుతుంది.

అందువల్ల అసలు ప్రశ్న "రష్యా నుంచి చమురు కొనాలా? వద్దా?" అనేది మాత్రమే కాదు. అసలు ప్రశ్న---"భారతదేశం తన ఇంధన అవసరాలను ఏ దేశం ఒత్తిడికీ లోనుకాకుండా ఎలా సురక్షితం చేసుకోవాలి?" అనేదే.

దీనికి సమాధానం వివిధీకరణ. రష్యాతో సంబంధాలను కొనసాగిస్తూనే గల్ఫ్ దేశాలు, అమెరికా, ఆఫ్రికా మరియు ఇతర చమురు ఉత్పత్తిదారులతో ఇంధన భాగస్వామ్యాలను విస్తరించాలి. అదే సమయంలో దేశీయ చమురు, సహజ వాయువు అన్వేషణ, వ్యూహాత్మక ఇంధన నిల్వలు, విద్యుత్ వాహనాలు, సౌర-పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ వంటి ప్రత్యామ్నాయాలపై పెట్టుబడులను వేగవంతం చేయాలి.

భారతదేశం ప్రపంచ రాజకీయాల్లో ఏ ఒక్క శిబిరానికీ శాశ్వత అనుచరుడిగా కాకుండా, తన ప్రజల ప్రయోజనాలను కేంద్రంగా చేసుకున్న స్వతంత్ర నిర్ణయకర్తగా నిలవాలి. వ్యూహాత్మక స్వావలంబన అంటే ప్రపంచం నుంచి దూరం కావడం కాదు; ప్రపంచంతో సంబంధాలను కొనసాగిస్తూనే, జాతీయ ప్రయోజనాల ఆధారంగా స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంచుకోవడం.

ఇంధన భద్రత అంటే కేవలం ఈరోజు చమురు పొందడం కాదు---రేపటి ప్రపంచ సంక్షోభం వచ్చినా భారతదేశం యొక్క చక్రాలు ఆగకుండా ఉండే శక్తిని నిర్మించడం.

చమురు కోసం ప్రపంచాన్ని ఆశ్రయించడం తప్పు కాదు; కానీ మన భవిష్యత్తును ఏ ఒక్క దేశం చేతుల్లో పెట్టడం మాత్రం మనకు తగదు. భారత్‌కు కావాల్సింది కేవలం ఇంధనం కాదు---తన ఇంధన భవిష్యత్తును తానే నిర్ణయించుకునే శక్తి. అదే నిజమైన వ్యూహాత్మక స్వావలంబన.



## ఏర్పేడు శాఖా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్

**ఏర్పేడు, సెప్టెంబర్ 23, జయ జయహే**

ఏర్పేడు శాఖా గ్రంథాలయాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డివారి గురువారెడ్డి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని రికార్డులను పరిశీలించి, పాఠకులకు అందుతున్న సౌకర్యాలు, గ్రంథాలయ నిర్వహణ, ఏపీ గ్రంథాలయం యాప్ పనితీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.గ్రంథాలయ అధికారి, జిల్లా టెక్నికల్ రిసోర్స్ పర్సన్ బిలాల్‌తో చైర్మన్ పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఏపీ గ్రంథాలయం యాప్ ద్వారా ఎంతమంది పాఠకులు లాగిన్ అవుతున్నారు, గ్రంథాలయంలోని పుస్తకాల డిజిటలైజేషన్ ఎంతవరకు పూర్తయిందనే వివరాలను తెలుసుకున్నారు. జిల్లావ్యాప్తంగా యాప్ వినియోగం మరింత పెంచి పాఠకులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ, గ్రంథాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో కృషి చేస్తోందన్నారు. గ్రంథాలయ సేవలను సులభతరం చేసేందుకు రాష్ట్రంలో ఏపీ గ్రంథాలయం యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.పాఠకులు, విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు యాప్‌ను వినియోగించుకుని గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏర్పేడు శాఖా గ్రంథాలయంలో సుమారు 8 వేల పుస్తకాలు ఉండగా, ఇప్పటికే 4 వేల పుస్తకాల డిజిటలైజేషన్ పూర్తయిందని వెల్లడించారు. గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలు, జ్ఞాన భాండాగారాలని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి, జిల్లా టెక్నికల్ రిసోర్స్ పర్సన్ బిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల అప్రమత్తమైన యంత్రాంగం..!

### విశాఖలో 50 పునరావాస కేంద్రాలు సిద్ధం

### 24/7 కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు

### కొండవాలు ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 23, జయ జయహే**



బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలోని అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుందని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. ఉత్తర ఎమ్మెల్యే విష్ణకుమార్ రాజు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఆర్డీవోలు, ఇతర అధికారులతో కలిసి బుధవారం ఆయన జిల్లాలోని పలు కొండవాలు ప్రాంతాలు, వాయుగుండం ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. మాధవధార వాంబే కాలనీ, కస్తూరినగర్ లో కొండచరియలు జారిన ప్రదేశాలను పరిశీలించారు. ఇటీవల కాలంలో వాంబే కాలనీలో నివాసం ఉంటున్న ఓ మహిళ శ్లాబ్ పెచ్చులు పడటంతో గాయపడగా ఆమెను కలెక్టర్, ఎమ్మెల్యే, జీవీఎంసీ కమిషనర్ పరామర్శించి, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రస్తుతం వాయుగుండం విశాఖపట్నానికి సుమారు 190 కిలోమీటర్ల దూరంలో ఉందని, భూభాగాన్ని తాకే సమయం ఆలస్యమయ్యే అవకాశం ఉన్నందున రేపు సాయంత్రం వరకు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉ ఒదన్నారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, కొండవాలు ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, అవసరమైన చోట్ల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు విశాఖలో ఐదు కుటుంబాలను పునరావాస కేంద్రానికి తరలించామన్నారు. జిల్లాలో సుమారు 50 పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచామని, అవసరమైతే ప్రజలను తరలించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకున్నామని వెల్లడించారు. రోడ్లపై చెట్లు పడటం, డ్రైనేజీలు బ్లాక్ కావడం వంటి సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించేలా నగరం, జిల్లాలో ఫీల్డ్ స్థాయి బృందాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. అన్ని శాఖలతో కలిసి జిల్లా స్థాయిలో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, విశాఖ నగరంలో సిటీ ఆపరేషన్ సెంటర్, కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పరిస్థితిని రియల్‌టైమ్‌లో పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. వీటితో పాటు జోనల్ స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు సుమారు 20 ఫిర్యాదులు అందగా వాటిని వెంటనే పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు. రేపు సాయంత్రం వరకు భారీ వర్షాల సూచనలు ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. ఆయనతో పాటు భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, ఇతర అధికారులు ఉన్నారు.



## సిక్కోల్లో ఆర్నబ్ అవస్థలు

# నీటితో లోతట్టు ప్రాంతాలు

### రహదార్లు పంట పొలాలు వీధులు జలమయం

### అధికారుల సహాయం అంతంత మాత్రమే

**టెక్కలి సెప్టెంబర్ 23 జయ జయహే**

శ్రీకాకుళం జిల్లాలో రెండు రోజులుగా ఏకధాటిగా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న తుఫాన్ వర్షాలకు సిక్కోలు జిల్లా నుంచి ఇచ్ఛాపురం వరకూ గ్రామాలు , పట్టణాల రహదారులు, వీధులు, వంట పొలాలు నీళ్ల తో మునిగి స్థానిక ప్రజలకు, జంతు పక్షి జాతు లకు పలు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సిక్కోలు లోతట్టు ప్రాంతాలైన టెక్కలి, నరసన్నపేట, పాతపట్నం, పలాస, మందస, వజ్రపు కొత్తూరు, కోటబొమ్మాలి, సంతబొమ్మాలి, నందిగాం, మెలియా పుట్టి, సోంపేట, ఇచ్ఛాపురం వరకు సముద్ర తీర ప్రాంతాలు పూర్తిగా నీళ్లతో మునిగి స్థానికులు రాకపోకలు , వ్యవసాయాలు, పశు జీవాల మనుగడకు ఇక్కట్లు కు గురవుతున్నారు. నిరుపేదల జీవన విధానంలో ప్రతి క్షణము ఇబ్బందిగా కొనసాగుతోంది మౌలిక సదుపాయాలు అందుబాటులో లేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు, ప్రభుత్వ అధికార యంత్రాంగం సహకారం అంతంత మాత్రమే అందుతున్నట్లు పలువురు స్థానికులు వాపోతున్నారు. ఈ ప్రాంతాలను తక్షణమే కరువు ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించి తగిన సహాయక చర్యలు అందజేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.




# జడ్డ్యాడ వద్ద కూలిన వంశధార వంతెన

### కొత్త అగ్రహారం మీదుగా జాతీయ రహదారి రాకపోకల బంద్

### తప్పిన పెను ప్రమాదం

**టెక్కలి సెప్టెంబర్ 23 జయ జయహే**

శ్రీకాకుళం జిల్లా నందిగామ మండలం కొత్త అగ్రహారం పంచాయతీ జ డ్యాడ గ్రామ సమీపంలో వంశధార ఎడమ కాలువ వంతెన తుఫాన్ భారీ వర్షాలకు కృంగి కూలిపోయింది, కొత్త అగ్రహారం మీదుగా జాతీయ రహదారి 16 ను టెక్కలి పట్నం నుంచి ఒడిస్సా రహదారులను క లిపే రహదారి వంతెన శిధిలమైపోయి, కూలిపోవడంతో ఈ ప్రాంతం లోని రాకపోకలు నిలిచిపోయాయి, సంబంధిత అధికారులు ముందు జాగ్రత్త చర్యగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటుతో ప్రమాదాలనుఆ రికట్టడం జరుగుతుందని పెను ప్రమాదం తప్పిందని స్థానిక యువజన సంఘం ప్రతినిధి రాకోటి రమేష్, గ్రామస్తులు తెలిపారు.



## గురువులపై దాడి..

# వైసీపీ దుర్మార్గానికి పరాకాష్ఠ

### జనసేన నేత గురాన అయ్యలు

**విజయనగరం:(జయ జయహే)**

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి భావితరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయులపై వైసీపీ శ్రేణులు దాడులకు పాల్పడటం దుర్మార్గమని జనసేన నేత గురాన అయ్యలు మండిపడ్డారు. విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై వైసీపీ చేపట్టిన ఆందోళన సందర్భంగా చోటుచేసుకున్న ఉద్రిక్తతపై ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.పాఠాలు చెప్పే గురువులపై చేయిచేసుకోవడం హేయమైన చర్య అని, బాధ్యులను ఉపేక్షించకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉ పాధ్యాయులంటే గౌరవం లేని వైసీపీ నేతలు, కష్టపడి ఉద్యోగాలు సాధించిన టీచర్లను అవమానించడంతో పాటు దాడులకు దిగారని విమర్శించారు. క్రీడల్లో ప్రతిభ చాటి పతకాలు సాధించి, కష్టపడి చదివి డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన వారిపై అనుమానాలు రేకెత్తించడం సరికాదన్నారు. స్పోర్ట్స్ కోటా టీచర్లు తమ వద్ద ఉన్న ధ్రువపత్రాలు, పతకాలు నిజమైనవేనని వెల్లడించినా రాజకీయ రాద్ధాంతం చేయడం దేనికని ప్రశ్నించారు. ఉ పాధ్యాయులను కించపరిచే రాజకీయాలు మానుకోవాలని జగన్ రెడ్డికి హితవు పలికారు.



# ఎమ్మెల్యే రాజు రైతుల పక్షపాతి

### చెరకు రైతులు బకాయిలు విడుదలపై హర్షం

**బుచ్చయ్యపేట, జయ జయహే**

గోవాడ సుగర్స్ రైతుల బకాయిల చెల్లింపుకు క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం తెలపడం, నిధులు మంజూరు చేయడంపై మండల టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేశారు.బుధవారం కొమ్మళ్లపూడిలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మండల టిడిపి అధ్యక్షుడు ఎంవీవి సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి జి. కోటేశ్వరరావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు తమరాన దాసు,సుగర్స్ మాజీ డైరెక్టర్ దొంకిన అప్పలనాయుడు సంయుక్తంగా మాట్లాడారు. ఎమ్మెల్యే రాజు రైతుల పక్షపాతి అని అన్నారు. ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేసిన సభ్య రైతుల బకాయిలు చెల్లించేందుకు ఎమ్మెల్యే కేస్ఎన్ఎస్ రాజు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెషన్ లోనూ ప్రధాన సమస్యలుగా చెరుకు రైతుల బకాయిలు,బిఎన్ రోడ్డుల గురించే ప్రస్తావించేవారున్నారు. సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం సమర్పించారన్నారు.చెరుకు రైతులకు రూ.28.43కోట్లు విడుదల చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజుకి సీఎం చంద్రబాబు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచులు పత్తి రామారావు, మైదాన నాని బాబు



# వరసిద్ధి వినాయకుడిని పురవీధుల్లో పుష్పక వాహనంపై ఊరేగింపు

**దేవరాపల్లి, సెప్టెంబర్ 23, జయ జయహే**

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వరసిద్ధి వినాయకుడిని పురవీధుల్లో పుష్పక వాహనంపై ఊరేగించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మణి నాయుడు, ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చల్లా కృష్ణవేణి నానాజీ మాట్లాడుతూ స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం (నేడు ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ దేవాలయముల నుండి వేద పండితులను ఆహ్వానించి వేదసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రధాన దేవాలయము నందు కళ్యాణ వేదిక వద్ద ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు చతుర్వేద పారాయణం, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు ప్రముఖ వేద విద్వాంసులచే చతుర్వేద స్వస్తి, వేద ప్రసస్తి గురించి ప్రముఖ వేద భాష పండితుల ఉపన్యాసం, తర్వాత దేవస్థానం వారిచే వేద పండితులకు సత్కార కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో పెంచల కిషోర్, బోర్డు సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

# చాక్ ముక్కపై కాణిపాక గణేశుడి సూక్ష్మ శిల్పం

**కాకినాడ (జయ జయహే)**



కాకినాడకు చెందిన సూక్ష్మ కళాకారుడు అరిపాక రమేష్ బాబు తన అద్భుతమైన కళా ప్రతిభతో మరోసారి అందరినీ ఆకట్టుకున్నారు. చిన్న చాక్ ముక్కపై కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి సూక్ష్మ శిల్పాన్ని అత్యంత నైపుణ్యంతో రూపొందించారు.సాధారణంగా కనిపించే చిన్న చాక్ ముక్కను అందమైన కళాఖండంగా మలచిన రమేష్ బాబు, ఎంతో ఓర్పు, ఏకాగ్రతతో గణేశుడి రూపాన్ని సున్నితంగా చెక్కారు. చిన్న పరిమాణంలో ఉన్న చాక్ ముక్కపై గణేశుడి రూపాన్ని స్పష్టంగా తీర్చిదిద్దడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది.అరిపాక రమేష్ బాబు ఇప్పటికే వండర్ బుక్ అఫ్ రికార్డ్స్ లో రికార్డు హోల్డర్‌గా గుర్తింపు పొందారు. సూక్ష్మ కళలో ఆయన సాధించిన ప్రతిభకు ఈ గుర్తింపు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. వివిధ చిన్న వస్తువులపై అద్భుతమైన శిల్పాలను రూపొందిస్తూ ఆయన తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.కాణిపాక గణేశుడి సూక్ష్మ రూపాన్ని చాక్ ముక్కపై రూపొందించడం ఆయన కళా నైపుణ్యానికి, సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచింది. ఈ అరుదైన కళాఖండాన్ని చూసిన కళాభిమానులు రమేష్ బాబు ప్రతిభను అభినందిస్తున్నారు.సూక్ష్మ కళను ప్రోత్సహించడంతో పాటు, ఇలాంటి ప్రతిభావంతులైన కళాకారులకు మరింత గుర్తింపు, ప్రోత్సాహం అందించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.





## ఎమ్మెల్యే గణబాబును కలిసిన విద్యుత్ ఎస్ఈ

# సింహాచలం నాయుడు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 23, జయ జయహే :**

విశాఖపట్నం ఆపరేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బి. సింహాచలం నాయుడు బుధవారం విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విశాఖ నగరంలో విద్యుత్ సరఫరా, వినియోగదారుల సమస్యల పరిష్కారం, విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు. నూతన బాధ్యతల్లో సమర్థవంతంగా సేవలందించాలని ఎమ్మెల్యే గణబాబు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గోపాలపట్నం సబ్‌డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్. అప్పన్నబాబు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్. శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.




# నరవ కరాటే విద్యార్థుల విజయకేతనం

### నిత్యం సాధన బెల్ట్ గ్రేడింగ్ లో ప్రతిభ

### ఉదయం, సాయంత్రం కరాటే శిక్షణ

**విశాఖపట్నం, జయ జయహే**

ఫార్మాసిటీ కాలనీ, లేపర్తి అగ్రహారం, అగనంపూడిలో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో నరవ కరాటే విద్యార్థులు ప్రతిభ చాటి బెల్ట్‌లు, ధ్రువపత్రాలు సాధించారు. విద్యార్థుల ప్రతిభను ఏపీ ఇంటర్నేషనల్ ఒకినావన్ షోరిన్ ర్యూ సెబుకాన్ కరాటే అసోసియేషన్ చైర్మన్ సుమన్ తల్వార్ అభినందించారు. నరవలోని శిక్షణ కేంద్రంలో విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం 5.30 నుంచి 6.30 గంటల వరకు, సాయంత్రం 5.30 నుంచి 6.30 గంటల వరకు కరాటేలో శిక్షణ ఇస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ కె. శివ గణేష్ తెలిపారు. కరాటే శిక్షణతో పిల్లల్లో శారీరక దారుఢ్యంతోపాటు క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణ నైపుణ్యాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. నరవ, పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు శిక్షణలో చేరవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 95150 84679 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

For a pure tomorrow.. జయ జయహే

# గోవాడ షుగర్ ఫ్యాక్టరీ బకాయిల రూ.28.43 కోట్ల చెల్లించేందుకు ఆమోదం

## కూటమి ప్రభుత్వ నిర్ణయంపై హర్షాతిరేకాలు

**చోడవరం సెప్టెంబరు 23 జయ జయహే**

చోడవరం నియోజకవర్గ ప్రజలు, చెరకు రైతుల కు చెల్లించాల్సిన గోవాడ షుగర్ ఫ్యాక్టరీ బకాయిల చెల్లింపు అంశంపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 28.43 కోట్ల బకాయిల చెల్లింపునకు సంబంధించి సబ్‌కమిటీ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంతో చోడవరం నియోజకవర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా చోడవరం పట్టణంలోని నాలుగు రోడ్ల ప్రధాన కూడలిలో బుధవారం సాయంత్రం కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ పాలాభిషేకం నిర్వహించి, బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చెరకు రైతుల ప్రయోజనాల కోసం సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రి, చోడవరం శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు రాష్ట్ర ప్రభుత్వ



పెద్దలకు స్థానిక నాయకులు, రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ బకాయిల చెల్లింపునకు ఆమోదం లభించడం చెరకు రైతులకు ఎంతో ఊరటనిచ్చే నిర్ణయమని వారు పేర్కొన్నారు.

# శ్రీకాళహస్తిలో జనసేనలోకి వైసీపీ నాయకులు, యువత భారీ చేరిక

**శ్రీకాళహస్తి**



శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీకి మరోసారి బలం చేకూరింది. ఏఎం పుత్తూరు ప్రాంతానికి చెందిన సుమారు 40 మంది వైసీపీ నాయకులు, యువకులు గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. శ్రీకాళహస్తిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ, జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలు, పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను విశ్వసించి యువత స్వచ్ఛందంగా పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పవన్ కళ్యాణ్ నాయకత్వానికి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోనూ జనసేన పార్టీ మరింత బలోపేతం అవుతోందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది ప్రజలు, యువకులు జనసేనలో చేరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పార్టీలో చేరిన గిరి ప్రసాద్ మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజల పట్ల ఆయన చూపుతున్న అంకితభావాన్ని గుర్తించి జనసేన పార్టీలో చేరినట్లు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీ విస్తరణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. జనసేనలో చేరిన వారిలో గిరి ప్రసాద్, రమేష్, సురేష్, చెంగయ్య, కమలాకర్, మోహన్, లోకనాథం, ప్రశాంత్, చిన్న కుప్పయ్య, హరి, నరేంద్ర ప్రసాద్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జయప్రకాష్, కుమార్, గరికపాటి చంద్ర, మహేష్, చిరంజీవి, రఘు, ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎంతటి సమస్య వచ్చినా ముందుంటా

## వైఎస్సార్‌సీపీ కుటుంబానికి అండగా ఉంటా:..బిడిజన అప్పారావు

**కొయ్యూరు (జయ జయహే న్యూస్) సెప్టెంబర్ 24**



పదవులు తాత్కాలికం, ప్రజా సేవ మాత్రమే శాశ్వతం. రాజకీయాలకతీతంగా, వర్గ విభేదాలు లేకుండా డౌనూరు సెగ్మెంట్ పరిధిలోని ప్రజలందరి సంక్షేమం కోసం పని చేయడం నాకు ఎనలేని సంతృప్తినిచ్చింది" అని డౌనూరు సెగ్మెంట్ మాజీ ఎంపీటీసీ బిడిజన అప్పారావు పేర్కొన్నారు. కొయ్యూరు మండలం, అల్లూరి జిల్లా ఎంపీటీసీల పదవీ కాలం ముగుస్తున్న సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గడిచిన ఐదేళ్ల కాలంలో డౌనూరు, మూలపేట, గదబపాలెం, చిట్టెంపాడు పంచాయతీల పరిధిలో తనను ఎంపీటీసీగా ఆదరించి, అడుగడుగునా మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాకు పొలిటికల్ లైఫ్ ఇచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. ఈ రోజుతో పదవీ కాలం ముగిసినప్పటికీ.. కొయ్యూరు మండలంలో ఎక్కడైనా, ఎవరికైనా ఎంతటి సమస్య వచ్చినా సరే నేను ఎల్లప్పుడూ మీకంటే ఒక అడుగు ముందే ఉంటానని నా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ మనస్ఫూర్తిగా భరోసా ఇస్తున్నాను. మీ కష్టసుఖాల్లో భాగస్వామినై, పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తాను" అని స్పష్టం చేశారు. ఈ ఐదేళ్ల ప్రయాణంలో నాకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు. పార్టీలు, వర్గాలు ఏవైనా... గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం అన్నప్పుడు అందరం ఒకే తాటిపై నిలబడి పని చేశాం" అని ఆయన అన్నారు. రాజకీయ పదవి ఉన్నా, లేకపోయినా ఒక సామాన్య కార్యకర్తగా, మీ ఇంటి బిడ్డగా ఎల్లప్పుడూ డౌనూరు సెగ్మెంట్ ప్రజలకు అందుబాటులో ఉంటానని, మన ప్రాంత సంక్షేమం కోసం తన వంతు కృషిని నిరంతరం కొనసాగిస్తానని ఆయన పునరుద్ఘాటించారు.

# పాడేరు డిఆర్వో లోకేశ్వరావు అరెస్టు

## రూ.50 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ అధికారి

## చిరుద్యోగి జీత క్రమబద్ధీకరణకు లంచం డిమాండ్

**పాడేరు, సెప్టెంబర్ 23, జయ జయహే**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో అవినీతి నిరోధక శాఖ అధికారులు నిర్వహించిన దాడిలో జిల్లా రెవెన్యూ అధికారి పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న మారోతు వేంకట సూర్య లోకేశ్వరరావు రూ.50 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. బుధవారం సాయంత్రం పాడేరు ఉప కలెక్టర్ కార్యాలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పాడేరు కలెక్టరేట్‌లో జూనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న అమ్ము సూర్య చక్రవర్తి వేతన శ్రేణిని క్రమబద్ధీకరించడంతో పాటు, 2024 వరకు మంజూరు కాకుండా నిలిచిపోయిన వార్షిక వేతన పెంపుదలలను మంజూరు చేయడానికి లోకేశ్వరరావు రూ.50 వేల లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. దీంతో బాధితుడు విశాఖపట్నం పరిధిలోని అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన అధికారులు పక్కా ప్రణాళికతో పాడేరులో వల పన్నారు. బాధితుడి నుంచి రూ.50 వేల నగదును తీసుకుంటున్న సమయంలో లోకేశ్వరరావును అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆయనను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. లోకేశ్వరరావు 2005లో ఎక్సైజ్ శాఖలో ఉప పరిశీలకుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం రెవెన్యూ శాఖలో చేరి డిప్యూటీ కలెక్టర్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ హోదాల్లో పనిచేసి, ప్రస్తుతం జిల్లా రెవెన్యూ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే వెంటనే అవినీతి నిరోధక శాఖకు ఫిర్యాదు చేయాలని అధికారులు ప్రజలకు సూచించారు. ఇందుకోసం 1064 టోల్‌ఫ్రీ నంబరుకు లేదా 9440440057కు సమాచారం అందించాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

# మన్యం జిల్లాలో 'ఆపరేషన్ త్రిశూల్' పటిష్టం

## కేవలం ఫోటోలకే పరిమితం కావొద్దు.. క్షేత్రస్థాయిలో మార్పు రావాల్సిందే

## కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, ఎస్పీ ఎస్.వి. మాధవ రెడ్డి ఆదేశాలు

**పార్వతీపురం (జయ జయహే )**

పార్వతీపురం మన్యం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా 'ఆపరేషన్ త్రిశూల్' ను అత్యంత పటిష్టంగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ నుండి నిర్వహించిన వివిధ శాఖల అధికారుల సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. కేవలం సమావేశాలు, ఫోటోలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవిక మార్పు తీసుకురావడమే ధ్యేయంగా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం:**

జిల్లాను "జీరో డ్రగ్స్" జిల్లాగా మార్చేందుకు ఒడిశా సరిహద్దులోని 29 మార్గాల్లో నిఘా పెంచి ర్యాండమ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గంజాయి సరఫరాపై సమాచారం




కోసం '1908' టోల్ ఫ్రీ నంబర్, "బ్రేక్ ది సైలెన్స్" ప్రచారాన్ని వేగవంతం చేశామన్నారు. డీ-అడిక్షన్ కేంద్రాల్లో చికిత్స పొందిన వారికి రెండేళ్ల పాటు ఫాలో-అప్, దూరప్రాంతాల వారికి వీడియో కాల్స్ ద్వారా కౌన్సెలింగ్ ఇవ్వాలని ఆదేశించారు.

**విద్యార్థులను ప్రచారాలకు వాడితే చర్యలు:**

విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగించేలా ర్యాలీలు, ప్రచార ఊరేగింపులు, ఫోటోషూట్‌లకు వారిని ఉపయోగించవద్దని కలెక్టర్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు, ఒక విద్యార్థి లీడర్‌ను నోడల్ పర్సన్లుగా నియమించాలన్నారు. యువతను సన్మార్గంలో నడిపేందుకు 15-25 ఏళ్ల వారితో యూత్ క్లబ్‌లు ఏర్పాటు చేసి క్రీడలు, ట్రెక్కింగ్ వంటివి నిర్వహించాలన్నారు.

**రహదారి భద్రత ఢ వైద్య నిబంధనలు:**

ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లలో ప్రాణనష్టం తగ్గించేందుకు పాత లారీ, బస్సు టైర్లను ప్రొటెక్టివ్ బారియర్లుగా అమర్చాలని సూచించారు. రహదారుల పక్కన విజన్‌కు అడ్డుగా ఉన్న పొదలను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మిన ఒక మెడికల్ షాపును 90 రోజుల పాటు సస్పెండ్ చేశామని, మిగిలిన 46 షాపులను ఈ నెలాఖరు నాటికి 100% తనిఖీ చేయాలని స్పష్టం చేశారు.

**మహిళా భద్రత, బాల్యవివాహాల అడ్డుకట్ట:**

మహిళల సమస్యలను తెలుసుకునేందుకు ప్రత్యేక ప్రశ్నావళి రూపొందించాలని ఎంఎస్కే లను ఆదేశించారు. బాల్యవివాహాల నివారణకు 12 నుండి 25 ఏళ్ల అమ్మాయిల వివాహ సమాచారాన్ని గూగుల్ ఫారమ్‌ల ద్వారా నమోదు చేసి నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ, ఆర్టీఓ రెడ్డి, డీసీహెచ్ఎస్ నాగభూషణరావు, మెప్మా పీడీ, ఐసీడీఎస్ పీడీ కనకదుర్గ, డీఎస్పీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# శ్రీ ఈశ్వర్ రెడ్డి లా కాలేజీ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై జాతీయ వెబినార్

**ఏర్పేడు, సెప్టెంబర్ 23, జయజయహే:**

అంజిమేడులోని శ్రీ ఈశ్వర్ రెడ్డి కాలేజ్ ఆఫ్ లా ఆధ్వర్యంలో "జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఆథర్‌షిప్" అనే అంశంపై బుధవారం ఆన్‌లైన్ వెబినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన న్యాయ నిపుణుడు కొక్కంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంలో వేగంగా వస్తున్న మార్పుల వల్ల కృత్రిమ మేధస్సు (ఏఐ) సృష్టించే సమాచారానికి చట్టబద్ధమైన గుర్తింపు, మేధో సంపత్తి హక్కుల పంపిణీకి ఉన్న ప్రాధాన్యతను వివరించారు. కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.నిత్యదేవి నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో ఏఐ యుగంలో చట్టాల ప్రాముఖ్యత, సృజనాత్మక హక్కుల పరిరక్షణ మరియు డిజిటల్ భవిష్యత్తుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ ఆన్‌లైన్ వెబినార్‌లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు పలువురు న్యాయ నిపుణులు పాల్గొన్నారు.

# ముగిసిన గణపతి దీక్ష మాలధారణ

**చోడవరం సెప్టెంబరు 23 జయ జయహే**



చోడవరం స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి గణపతి నవరాత్రి ఉత్సవాలు పూర్తి అయిన సందర్భంగా గణేష్ మాల విసర్జన దీక్ష విరమణ బుధవారంతో ము- గిసింది. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన అనేక మంది వినాయక భక్తులు తో గణపతి హోమం జరిపించి దీక్ష విరమణ చేపట్టారు.

# ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు

**చోడవరం సెప్టెంబర్ 23 జయ జయహే**



చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిసాయి. దేవాదాయశాఖ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14న ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు గౌరవ అధ్యక్షునిగా, శ్రీను అధ్యక్షునిగా ఉత్సవాల నిర్వహించారు. ప్రధాన అర్చకులు కొడమంచిలి వెంకట్రావు, కొడమంచిలి చలపతి నేతృతంలో గల అర్చక బృందం తొమ్మిది రోజులు స్వామివారికి తొమ్మిది అలంకరణలు నిర్వహించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. చివరి రోజు మంగళవారం రాత్రి ముగింపు సందర్భంగా పండిత సత్కారం, దాతల సత్కారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు రుద్రాక్ష గణపతిగా ప్రదోష కాలంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలకు సహకరించిన దాతలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంగా శ్రీనివాసరావు, ఈవో ఆశ కిరణ్మయి, పాలకవర్గ సభ్యులు ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మీ డీ నరసింహారావు, యు శ్రీనివాస్, డిఎంవి జయసింహ, బివిఎస్ సంతోష్ కుమారి, వై వరలక్ష్మి, ఎస్ లక్ష్మి, జే మురళి, వై వెంకటలక్ష్మి, కె ఈశ్వరరావు, ఎం ఈశ్వరమ్మ, కే వెంకట్రావు, నల్లమిల్లి గనిరెడ్డి, శరగడం సిమ్ము నాయుడు, సువ్వాడ వాసుదేవరావు, విజయలక్ష్మి, అంజనా చౌదరి ఇంకా అనేకమంది భక్తులు అర్చక బృందం పాల్గొన్నారు.



# స్వామి వారి లడ్డు ధర 50,000

**చోడవరం సెప్టెంబర్ 23 జయ జయహే**

గణపతి నవరాత్రి మహోత్సవ సందర్భంగా ప్రతి ఏడాది చోడవరంకి చెందిన అడప స్వీట్స్ వారు చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారికి 50 కేజీల లడ్డు ప్రసాదాన్ని సమర్పిస్తారు. దానిని స్వామివారికి నైవేద్యంగా సమర్పించి చివరి రోజు బహిరంగ వేలం నిర్వహిస్తారు. ఈ వేలం ద్వారా వచ్చే సొమ్మును అన్న ప్రసాదానికి వినియోగిస్తారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన స్వామి వారి లడ్డు ప్రసాదం వేలంలో అడ్డురుకు చెందిన సరగడం సిమ్మి నాయుడు 50 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఈ సొమ్ముతో భక్తులకు అన్న ప్రసాదం అందజేస్తామని ఆలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ మంగ శ్రీనివాసరావు , ఈవో కేబి ఆశకిరణమై గ్రూపులో సభ్యులు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, లక్ష్మీ నరసింహరావు, శ్రీనివాస్, మురళి వెంకటలక్ష్మి, వరలక్ష్మి, ఈశ్వరరావు, ఈశ్వరమ్మ, సంతోష్ కుమారి, అర్చకులు వెంకటరావు, చలపతి, దాతలు నల్లమిల్లి గనిరెడ్డి, శరగడం సిమ్ము నాయుడు, సువ్వాడ వాసుదేవరావు, విజయలక్ష్మి, అంజనా చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# విజయ గణపతికి ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నదానం

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 23, జయ జయహే**

శ్రీకాళహస్తి: విజ్ఞానగిరి కొండ కింద కొలువై ఉన్న విజయ గణపతి స్వామి ఆలయంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 10వ రోజు ప్రత్యేక పూజలు, కైంకర్యాలు, పుష్పార్చన, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి దేవస్థానం కార్యనిర్వహణాధికారి బండి వెంకటేశ్వర్లు, పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. జనసేన నాయకులు కుమార్, గరికపాటి చంద్ర, బీజేపీ సీనియర్ నాయకులు గరికిపాటి రమేష్ తదితరులు కూడా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి విజయ గణపతి స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. విజయ గణపతి వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం వంకాయల సిద్దయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, టీడీపీ టౌన్ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గురవా రెడ్డి, గ్రంథాలయ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు పేట బాలాజీ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు అద్దంకి కిట్టు, కుమార్ స్వామి, తిప్ప చైర్మన్ నెమల్లూరు సుబ్రహ్మణ్యం (బుజ్జి), మునిరాజా యాదవ్, సతీష్, గంగులపూడి హరి, రామచంద్రయ్య, కొట్టి అనిల్ తదితరులు పాల్గొన్నారు.





## వీఆర్ఏల సహాయ నిరాకరణ ఉద్యమానికి సంఘీభావం

**తొట్టంబేడు, సెప్టెంబర్ 23, జయ జయహే**

తొట్టంబేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపు మేరకు తొట్టంబేడు మండలంలో గ్రామ రెవెన్యూ సహాయకులు చేపడుతున్న సహాయ నిరాకరణ ఉద్యమానికి వివిధ ప్రజా, కార్మిక సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు జనమాల గురవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్, జిల్లా నాయకులు ఆర్. శ్రీనివాసులు, ఏఐటీయూసీ నాయకులు సీహెచ్. శివకుమార్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకురాలు చారులత తదితరులు వీఆర్ఏల ఆందోళనకు మద్దతు ప్రకటించారు. వీఆర్ఏలు చేపడుతున్న సహాయ నిరాకరణ ఉద్యమానికి తమ సంఘాల తరఫున సంపూర్ణ సంఘీభావం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.



## విలేఖరి కుటుంబానికి అండగా నిలిచిన విలేకరులు, వెలుగు సిబ్బంది

**మునగపాక, సెప్టెంబర్ 23, జయ జయహే:**

మునగపాక మండలంలోని వెలుగు కార్యాలయంలో అకౌంటెంట్గా పనిచేస్తున్న ఆడారి వెంకటలక్ష్మి భర్త విలేకరి శ్రీనివాస్ నాయుడు ఇటీవల మరణించడంతో మండల విలేకరుల బృందం 10000 రూపాయలు ఆ కుటుంబ సభ్యులకి ఇచ్చి అండగా నిలిచారు. అలాగే వెలుగు జిల్లా సమాఖ్య మండల సమైక్య వెలుగు సిబ్బంది సహకారంతో రెండు లక్షల రూపాయలు సమీకరించి వెంకటలక్ష్మి కుమార్తెలు ఇద్దరు పేరున ఒక్కొక్కరి పేరున లక్ష రూపాయలు చొప్పున డిపాజిట్ చేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సచీదేవి, ఏపీఎంలో, సీసీ లు, వెలుగు సిబ్బంది, వెలుగు ఏపిఎంలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మునగపాక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దాడి అరుణ్ కుమార్, కార్యదర్శి వెలగ జగదీష్, కర్రి భాస్కరరావు, ఆడారి ఆత్మారామ్ తదితరులు మునగపాక ప్రెస్ క్లబ్ తరపున పదివేల రూపాయలు విరాళంగా ఇచ్చి ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచారు.



## మండల పరిషత్, జిల్లా పరిషత్ సభ్యులకు సన్మానం

**మునగపాక, సెప్టెంబర్ 23, జయ జయహే:**

మునగపాక మండల పరిషత్ జిల్లా పరిషత్ సభ్యులకు పదవీకాలం ముగియడంతో బుధవారం మునగపాక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సిబ్బంది, మండల రెవెన్యూ సిబ్బంది సన్మానించి అభినందించారు. ఎంపీపీ మొల్లేటి కృష్ణవేణి, జెడ్పిటిసి పెంటకోట సోమ సత్యనారాయణ, ఎంపీటీసీలు మద్దాల వీరు నాయుడు, వైస్ ఎంపీపీ మల్ల కాశి సురేష్, ఎంపీటీసీలు భుజ వెంకట శ్రీనివాసరావు, మద్దాల వీరు నాయుడు, పిల్లా శిరీష, శరణం అప్పలనరస, బొడ్డేడ హైమావతి, సూరిశెట్టి రాము, కాండ్రేగుల కిరణ్ కుమార్, పాలిపిని శ్రీనులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మొల్లేటి శంకర్, మొల్లేటి నారాయణరావు, మొల్లేటి వినోద్, బొడ్డేడ బుజ్జి, ఎంపీటీసీ వెంకటలక్ష్మి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



## నెల 25న నులిపురుగుల నివారణ దినోత్సవం

**మాడుగుల సెప్టెంబర్ 23 జయ జయహే**

ఈనెల 25న జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా ప్రతీ పాఠశాలలో నూ ప్రతీ విద్యార్థి కి మందులు పంపిణీ చేయాలని ఎండిఓ కే అప్పారావు, తహసీల్దార్ కే రమాదేవి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఎండిఓ కార్యాలయంలో డాక్టర్లు ద్వారా మాత్రలు పంపిణీ చేశారు. ఈ మాత్రలు విద్యార్థులు నమిలి చప్పరించాలనీ, మింగరాదని డాక్టర్లు తెలిపారు.




## మంపలో ఎంపీడీఓ జీడీవీ ప్రసాద్ పర్యటన

### తాటాకు ఇళ్ల వాసులకు తుఫాను హెచ్చరిక..

**కొయ్యూరు (జయ జయహే న్యూస్) సెప్టెంబర్ 24,**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, రాబోయే నాలుగు రోజులు భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో మంప గ్రామ పంచాయతీలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎంపీడీఓ జీ.డీ.వీ. ప్రసాద్ ఆధ్వర్యంలో అధికారుల బృందం మంగళవారం ఉదయం మంప పంచాయతీలో పర్యటించారు. స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా తాటి ఆకుల గుడిసెలో నివసిస్తున్న వృద్ధుడిని కలిసి, తుఫాను సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. తాటాకు, రేకుల ఇళ్లు బలహీనంగా ఉండటంతో సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని, వాగులు, వంకలు, చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద ఉండవద్దని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే పంచాయతీని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఐదేళ్ల పాలనలో అభివృద్ధికి పెద్దపీట: ఎంపీపీ సీతమ్మ

### రూ.4 కోట్లతో మండల అభివృద్ధి పనులు

**ముంచంగిపుట్టు, జయ జయహే :**

మండల ప్రజా పరిషత్ ఎంపీపీ, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ఐదేళ్ల పదవీకాలం మరో రెండు రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఆత్మీయ సత్కార సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కె.ధర్మారావుతో పాటు పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపీపీతో పాటు ఎంపీటీసీ సభ్యులు ఎంపీడీవో ధర్మారావును సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తమ ఐదేళ్ల పదవీకాలంలో మండల అభివృద్ధికి సుమారు రూ.4 కోట్ల మేర మండల పరిషత్ నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో ప్రధానంగా తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చామని, అలాగే సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులను చేపట్టినట్లు వివరించారు. ఐదేళ్ల పాలనలో మండల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన అధికారులు, సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీవో ధర్మారావు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా మండల అభివృద్ధికి ఎంపీపీతో పాటు ఎంపీటీసీ సభ్యులు ఎంతో కృషి చేశారని అభినందించారు. వారి సహాయ సహకారాలతో మండల అభివృద్ధికి తన వంతు కృషి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తో వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, పి. సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం వైయస్ జగన్‌ను కలసిన సనపల

**తాడేపల్లి (జయ జయహే)**

తాడేపల్లి లోని కేంద్ర కార్యాలయంలో, విశాఖ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం సందర్భంగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా బీసీ అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మరింత రెట్టింపు ఉత్సాహంతో ముందుకెళ్లాలని వైఎస్ జగన్ సూచించారు



## మెట్టగూడకు మహర్దశ.. రూ.3.85 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి పనులు ప్రారంభం

**ముంచంగిపుట్టు, జయ జయహే :**

ప్రధానమంత్రి జనజాతీయ ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్మన్) పథకంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలోని మెట్టగూడ గ్రామం వద్ద రూ.3.85 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఐదు స్పాన్ల హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. వంతెన నిర్మాణంలో భాగంగా అబుట్‌మెంట్ పునాది తవ్వకం పనులను అధికారులు చేపట్టారు. లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాలకు రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు వర్షాకాలంలో వాగులు ఉధృతంగా ప్రవహించిన సమయంలో రాకపోకలు నిలిచిపోకుండా శాశ్వత రహదారి సౌకర్యం కల్పించడమే ఈ వంతెన నిర్మాణ ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. వంతెన నిర్మాణ పనులను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలకు ఎలాంటి లోటు లేకుండా వేగవంతంగా చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. బ్రిడ్జి పూర్తయితే మెట్టగూడ పరిసరాల్లోని గిరిజన గ్రామాల ప్రజలకు దశాబ్దాలుగా ఉన్న రవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ పనులను పాడేరు పీఐయూ ఈఈ ఎస్. రామకృష్ణ, ముంచంగిపుట్టు ఏఈ మురళి, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు.

For a pure tomorrow..
జయహే

# సినిమా ఫక్కీలో వరుస హత్యలు

(ప్రతాప్)

**ప్రేమించి పెళ్లి చేసుకున్న దంపతుల జీవితంలో చోటుచేసుకున్న వరుస హత్యలు తెలంగాణలో కలకలం రేపాయి. గర్భిణి భార్య వైష్ణవి హత్య కేసులో నిందితుడిగా ఉన్న చిత్తరి హరిబాబు ఆరు నెలల తర్వాత నిజామాబాద్‌లో హత్యకు గురయ్యాడు. ఈ కేసులో వైష్ణవి సోదరుడు గంధం సంతోష్‌ను నిజామాబాద్ పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.**





జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన వైష్ణవి 'వైషు అమ్మ' పేరుతో యూట్యూబ్ ఛానల్ నిర్వహించేది. ఆమెకు కోరుట్లకు చెందిన చిత్తరి హరిబాబుతో ప్రేమ వివాహం జరిగింది. మార్చి 17న వైష్ణవి తన ఇంట్లో మృతి చెందింది. అప్పటికి ఆమె నాలుగు నెలల గర్భిణి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు హత్య కేసు నమోదు చేసి హరిబాబును అరెస్టు చేశారు.

వైష్ణవిని గొంతు నులిమి, కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదనపు కట్నం వేధింపుల ఆరోపణలపై హరిబాబు తల్లి లక్ష్మి, అతడి సోదరులు ఆనంద్, అశోక్‌లపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. హరిబాబు జూలైలో బెయిల్‌పై విడుదలయ్యాడు.

సెప్టెంబర్ 17న సాయంత్రం నిజామాబాద్‌లోని రాజారాజేంద్ర కూడలి వద్ద హరిబాబుపై దాడి జరిగింది. కారులో వచ్చిన ముగ్గురు, నలుగురిలో ఒకరు బయటకు వచ్చి కొబ్బరికాయలు కోసే కత్తితో హరిబాబు మెడ, తలపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు.. తీవ్ర గాయాలతో హరిబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. దాడి దృశ్యాలు సీసీటీవీలో నమోదయ్యాయి.




హరిబాబు హత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో వైష్ణవి సోదరుడు గంధం సంతోష్ పేరు వెలుగులోకి వచ్చింది. సీసీటీవీ దృశ్యాలు, సాంకేతిక ఆధారాల ఆధారంగా సంతోష్‌ను పోలీసులు అరెస్టు చేసినట్లు నిజామాబాద్ పోలీసులు తెలిపారు. రైల్వే స్టేషన్‌కు వెళ్తుండగా సంతోష్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అతడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపింది.

హరిబాబు హత్య తర్వాత సంతోష్ సామాజిక మాధ్యమాల్లో ఒక వీడియో విడుదల చేసి, తన చెల్లిని హత్య చేసిన హరిబాబును తానే చంపానని పేర్కొన్నాడు. ఆ హత్యలో మరికొందరి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇతర నిందితుల కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి.

వైష్ణవి హత్య, హరిబాబు హత్య కేసుల దర్యాప్తు కొనసాగుతోంది. రెండు కేసుల్లోనూ ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై న్యాయపరమైన విచారణ కొనసాగాల్సి ఉంది.

ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ దంపతుల జీవితంలో ఆరు నెలల వ్యవధిలోనే తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నాలుగు నెలల గర్భిణిగా ఉన్న వైష్ణవి హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఆమె భర్త హరిబాబు అనంతరం నిజామాబాద్‌లో హత్యకు గురయ్యాడు. ఈ ఘటనతో రెండు కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి. హరిబాబు హత్య కేసులో వైష్ణవి సోదరుడు సంతోష్‌ను పోలీసులు అరెస్టు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు, ఇతరుల ప్రమేయంపై విచారణ అనంతరం స్పష్టత రానుంది.

మన సమాజంలో హింసాత్మక ఘటనలు వేగంగా పెరుగుతున్నాయి. కుటుంబ విభేదాలు, ఆస్తి తగాదాలు, అనుమానాలు, క్షణికావేశం, ప్రతీకార భావనలు చివరకు హత్యలు, దాడులు, ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. ఒకప్పుడు సమస్యలను కుటుంబ పెద్దల సమక్షంలో చర్చించి పరిష్కరించుకునే సంప్రదాయం ఉండేది; ఇప్పుడు సంభాషణ స్థానంలో కోపం, సహనం స్థానంలో అసహనం, అనుబంధాల స్థానంలో స్వార్థం పెరుగుతున్నాయి. రక్తసంబంధాలు, వివాహ బంధాలు, స్నేహాలు కూడా అనుమానాలు మరియు ఆధిపత్య భావనలతో బలహీనపడుతున్నాయి. ఇతరుల బాధను అర్థం చేసుకునే మానవత్వం తగ్గిపోవడం, సోషల్ మీడియా ప్రభావంతో ప్రతీకారాన్ని సమర్థించే ధోరణి పెరగడం మరింత ఆందోళన కలిగిస్తోంది. చట్టంపై నమ్మకం, పరస్పర గౌరవం, కుటుంబ సంభాషణ, మానసిక ఆరోగ్యంపై అవగాహనను పెంచకపోతే హింస సమాజపు సాధారణ ప్రవర్తనగా మారే ప్రమాదం ఉంది.

(మీడియా వార్తల ఆధారంగా)

## ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**ఎంపీపీ రంజపల్లి ఉషారాణి**

**అరకులోయ: సెప్టెంబర్ 23 జయ జయహే.**



తీవ్ర తుపాను నేపథ్యంలో అరకు వ్యాలీ మండలం ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అరకు వ్యాలీ ఎంపీపీ రంజపల్లి ఉషారాణి సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం 25వ తేదీ వరకు తుపాను ప్రభావంతో నియోజకవర్గ వ్యాప్తంగా భారీ నుండి అతి భారీ వర్షాలు,ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కోరారు. ముఖ్యంగా ఏజెన్సీ,లోతట్టు ప్రాంతాల ప్రజలు వాగులు,వంకల వద్దకు వెళ్లవద్దని,తాగునీరు,ఆహారం,మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. మండలంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యల్లో పాల్గొనాలని,ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు.



## ప్రమాదకర స్థాయికి డుడుమ జలాశయం

**బలిమెలకు 2,600 క్యూసెక్కుల నీటి విడుదల**

**ముంచంగిపుట్టు, జయ జయహే :**

ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్ ఖండ్ జలవిద్యుత్ కేంద్రానికి నిరందించే డుడుమ జలాశయంలో నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. వాయుగుండం ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో మత్స్యగెడ్డ వద్ద వరద ప్రవాహం పెరిగి, ఆ నీరు డుడుమ జలాశయంలోకి భారీగా చేరుతోంది.జలాశయం పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 2,590 అడుగులు కాగా, బుధవారం 2,587.9 అడుగుల నీటిమట్టం నమోదైనట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరువ కావడంతో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా జలాశయంలోని 2, 6వ నంబర్ గేట్లను ఆరు అంగుళాల చొప్పున ఎత్తి, దిగువ ప్రాంతంలోని బలిమెల జలాశయానికి 2,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో డుడుమ జలాశయానికి మరింత వరద నీరు చేరే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాత్రివేళ వాతావరణ పరిస్థితులను పరిశీలించి అవసరాన్ని బట్టి మరింత నీటిని దిగువకు విడుదల చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాలతో జలాశయానికి వరద ఉధృతి పెరగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.



## అంగన్వాడి కేంద్ర్రాలలో పోషణ మాసోత్సవాలు

**దేవరాపల్లి, సెప్టెంబర్ 23, జయ జయహే**

మండలంలోని కాశీపురం, రైవాడ అంగన్వాడి కేంద్రాల్లో బుధవారం పాషణ మాసోత్సవాలు ఘనంగా జరిగాయి. అంగన్వాడీ కార్యకర్త, సూపర్వైజర్, ఆశ ఫిమేల్ స్కూల్ టీచర్ మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల వయసుగల అంటే ప్రీ స్కూల్ పిల్లల తల్లులిద్దరు, ఎస్ హెచ్ జి సభ్యులు ఉంటారన్నారు. న్యూట్రిషన్ ఫుడ్ డెమోనిస్ట్రేషన్ కింద చిరుధాన్యాల ప్రదర్శన, వాటితో తయారు చేసే ఆహార పదార్థాల ప్రదర్శన, అంగన్వాడి కేంద్రంలో లబ్ధిదారులకు ఫుడ్ స్టాక్స్ కూడా ప్రదర్శించి ఏ ఏ ఫుడ్స్ లో ఏమేమి ఉంటుంది అన్న విషయమే లబ్ధిదారుకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పీ. లలిత కుమారి, సూపర్వైజర్లు ఎన్ కళ్యాణి, ఎం. రాములమ్మ, జి. ఆదిలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు పాల్గొని వివరించారు.



## మహా గణనాథునికి ప్రమిదల వెలుగులు

**దేవరాపల్లి, సెప్టెంబర్ 23, జయ జయహే :**

మహా గణనాథునికి ప్రత్యేక పూజల్లో భాగంగా మండలంలోని ములకలాపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి మట్టి ప్రమిదల వెలుగులు ఆకర్షణగా నిలిచాయి. శ్రీ అభయాంజనేయ యూత్ బృందం సభ్యులంతా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గణేశుడు ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఒక విన్నూతన కార్యక్రమాన్ని చేపట్టి, యువతలో ఆధ్యాత్మికత పెంపొందించే దిశగా మహా గణనాథుని వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ ఆదివారం అత్యంత వైభవంగా గణేష్ నిమజ్జనోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, శ్రీ అభయాంజనేయ యూత్ సభ్యులు, మహిళలు, యువత, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ కేశవస్వామి ఆలయంలో చోరీ

**దర్యాప్తు ముమ్మరం**

**చోడవరం, సెప్టెంబర్ 23 జయ జయహే**

చోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ కేశవస్వామి దేవస్థానంలో ఈనెల 22 రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బుధవారం ఉదయం ఆలయానికి వచ్చిన అర్చకులు తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆలయంలోని హుండీకి ఎలాంటి నష్టం జరగలేదు. అయితే అమ్మవారి నేత్రాలకు సంబంధించిన సుమారు 3 గ్రాముల బంగారం, సుమారు 505 గ్రాముల వెండి పూజా సామగ్రి చోరీకి గురైనట్లు గుర్తించారు.ఈ ఘటనపై చోడవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆలయంలోని సీసీటీవీ డివిఆర్ రికార్డింగులు, పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తూ, నిందితులను గుర్తించి చోరీకి గురైన వస్తువులను రికవరీ చేసేందుకు చర్యలు చేపడుతున్నారు.ఈ సందర్భంగా చోడవరం అప్పలరాజు మాట్లాడుతూ చోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ఆలయాల కమిటీలు, నిర్వాహకులు హుండీలోని నగదును ఎక్కువ కాలం ఉంచకుండా ఎప్పటికప్పుడు లెక్కించి భద్రపరచాలని సూచించారు. అలాగే ఆలయాల్లో విలువైన బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులను అవసరానికి మించి ఉంచకూడదని, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి రాత్రి సమయంలో భద్రతా పర్యవేక్షణను పటిష్టం చేసుకోవాలని సూచించారు.

## ఎల్లంపల్లి గిరిజన కాలనీలో ఘనంగా పోషణ మహోత్సవం

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 23, జయ జయహే**



శ్రీకాళహస్తి ఎల్లంపల్లి గిరిజన కాలనీలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి సీడీపీవో శాంతిదుర్గ సూచనల మేరకు ఎల్లంపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవంలో భాగంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించడంతో పాటు పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ గ్రేడ్-1 సూపర్‌వైజర్ ప్రియాంక మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారుల ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరమన్నారు. గర్భధారణ నుంచి శిశువు జన్మించిన అనంతరం తొలి వెయ్యి రోజులు శారీరక, మానసిక ఎదుగుదలకు అత్యంత కీలకమని తెలిపారు.పిల్లల వయసుకు అనుగుణంగా పౌష్టికాహారం అందించడం, గర్భిణులు, బాలింతలు పోషకాహార లోపానికి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న వివిధ పోషకాహార సేవలు, ఆహార పదార్థాల గురించి వివరించారు.ప్రగతి సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ స్థానికంగా లభించే ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు, చిరుధాన్యాలు, ఇతర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా వివిధ రకాల పౌష్టికాహార పదార్థాలు, పిండి వంటలను తయారు చేసి ప్రదర్శన ఏర్పాటు చేశారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార పదార్థాలను అందించారు. పౌష్టికాహార ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ కో-కన్వీనర్ రామచంద్ర, అంగన్వాడీ టీచర్లు పోలమ్మ, శివకుమారి, కళ్యాణి, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com